REGD. NO. PRL 18 ESTD: 1938 1.2.1991 శుక్రవారం రు. 1.50 ఐ

జిల్లారైతు

కలర్ ఆటో జెరాక్స్
రాధా థియేటర్ ఎదురుగా
శ్రీ రాఘవేంద్ర ఆటో జెరాక్స్-నెల్లూరు
ఫోన్ : 23649

సంపుటి: 8వ సంచిక: 6 ప్రచురణ: నెల్లూరు వెంకట రామాయయ్యగారు మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు శ్రీరామమూర్తి సంపాదకుడు : నెల్లూరు రోశేంద్రప్రసాద్

ముఖ్యమంత్రి ఢిల్లీ పర్యటన ఆంతర్యం

పార్లమెంట్ ఎన్నికలకు సన్నాహాలు!

అధిష్టానవర్గ నుంచి వత్తిడి వల్ల సమావేశాంది ముఖ్యమంత్రి, పిసిసీఅధ్యక్షుడు రిక్తహస్తాలతో తిరుగుప్రయాణమయ్యారని తెలిసిందే. అసెంబ్లీ సమావేశాలలోగా అన్ని జిల్లాలూ పర్యటించాలని తలపెట్టుకున్నారట. అయితే శ్రీ జనార్దనరెడ్డి పిసిసి అధ్యక్షుడిపై రిట్లీలో ఎటువంటి ఫిర్యాదు చేయబోగా, హనుమంతరావు తప్పేమీ లేదని, తానే ఆకస్మికంగా వెళ్ళి తప్పుచేశానని మాట్లాడగా చెప్పారట. హైదరాబాద్‌లో ఏదో రాజకీయ పరిణామాలను పురస్కరించుకుని అధిష్టాన వర్గం పిలుపు మేరకు ఢిల్లీ వెళ్ళిన ముఖ్యమంత్రి ఆ పర్యటనలోని ఆంతర్యం ఎవరికీ తెలియకుండా కాపాడుతున్నారు. ఎంత గుచ్చిగుచ్చి అడిగినా, ఆయనమంచి మాటమాత్రమైనా సంపాదించడం వీలే కుదల తరంతలేదు

రిపబ్లిక్ డే నాడు గాంధీరవ్‌లో జరిగిన సంఘటనపైకూడా రిట్లీ నాయకులు ముఖ్యమంత్రిని అడిగి వివరాలు తెలుసుకున్నారట. ఆయితే శ్రీ జనార్దనరెడ్డి పిసిసి అధ్యక్షుడిపై రిట్లీలో ఎటువంటి ఫిర్యాదు చేయబోగా, హనుమంతరావు తప్పేమీ లేదని, తానే ఆకస్మికంగా వెళ్ళి తప్పుచేశానని మాట్లాడగా చెప్పారట. హైదరాబాద్‌లో ఏదో రాజకీయ పరిణామాలను పురస్కరించుకుని అధిష్టాన వర్గం పిలుపు మేరకు ఢిల్లీ వెళ్ళిన ముఖ్యమంత్రి రిట్లీకి పోవడంవల్ల అందరి అభిప్రాయాలు తీసుకోలేకపోయారని - అసలు అంగీకారమాత్రం ఎన్నికలు ఎప్పుడైనా రావచ్చునని, అందుకు అనుగుణంగా పార్టీ సంసిద్ధమవ్వాలని ఆదేశించారట. ఈ పరిణామాలన్నీ చూస్తుంటే

డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి 70 ఏళ్ళ స్మృతులు

నా రాజకీయ జీవితానికి పునాది 1921 జనవరి 28 తేది!

"1920 ఆగస్టులో కలకత్తాలో జాతీయ కాంగ్రెస్ ప్రత్యేక మహాసభ గాంధీజీ అధ్యక్షతన జరిగింది. లాలాలజపతిరాయ్ అధ్యక్షతన కాంగ్రెస్ మహాసభ జరిగింది. ఆ మహాసభలో గాంధీజీ ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, న్యాయస్థానాలు, ప్రభుత్వ ఉద్యోగాలు, బిరుదులు అన్నిటినీ బహిష్కరించవలసిందిగా దేశ ప్రజలకు పిలుపునిచ్చారు. ఆ పిలుపు విద్యార్థి ప్రాయంలోని నా మనసుకు నాటుకుంది; కాని అప్పుడు ఏమీ చేయలేకపోయాను. 1921 లో నాగపూర్ కాంగ్రెస్ జరిగింది. అక్కడా సహాయ నిరాకరణ తీర్మానం ఆమోదించబడింది. అప్పుడు నా వయస్సు పదమూడున్నర సంవత్సరాలు; నా తమ్ముడు రామిరెడ్డి వయస్సు పదకొండున్నర సంవత్సరాలు. అప్పటికే మా అన్న చంద్రశేఖర రెడ్డి కాంగ్రెస్‌లో వున్నాడు. మాకూ ఏదైనా చేయాలనే సంకల్పం కల్గింది. నేను కాంగ్రెస్ వాదిని, నా అభిప్రాయాలు మీ మీద రుద్దదలచుకోలేదు అని మాకు స్పష్టంగా చెప్పేవాడు. మేమిద్దరం కలిసి మాట్లాడుకున్నాం; అన్న కాంగ్రెస్‌లో వుండగా, మనం తప్పకుండా గాంధీజీ పిలుపును పాటించవలసినదేనని నిర్ణయించుకున్నాం; స్కూలు బహిష్కరించాలనుకున్నాం; అప్పుడు నేను వి ఆర్ హైస్కూలులో ఫోర్తుఫారం చదువుతున్నాను మా నిర్ణయాన్ని మా అన్నకు తెలియజేశాము; ఆయన సరే నన్నారు స్కూలు మానివేశాను; ఆ రోజు 1921 జనవరి 28 వ తేది స్కూలు సరే మానివేశాము, చదువు కొనసాగించగలా, అందరులోని జాతీయ కళాశాలలో చేరాలను కున్నాము; మా అన్న వెంటనే తీసుకుపోయి ఫిబ్రవరి 3వ తేదినే చేర్పించేశాడు. తర్వాత నేను శాంతినికేతనానికి వెళ్ళాననుకోండి. 1921 జనవరి 28 తేది స్కూలు బహిష్కరించకుండా, జాతీయరంగంలో అడుగు పెట్టకుంటే నా జీవితం ఏ మార్గాన పయనించి వుండేదో! ఏ డాక్టర్నో, ఇంజనీర్నో అయివుండేవాడ్నేమో నాడు డాక్టరు చదవాలని వుండేది అందువల్లనే నా రాజకీయ జీవితానికి 1921 జనవరి 28 తేది పునాది అయింది; నేను విస్మరించలేని సుదినం అది".

> ## "నేను ఇరవయ్యవ శతాబ్దపు మనిషిని"
>
> "నేను 20వ శతాబ్దపు మనిషిని. శతాబ్దపు తొలి కాలంలో (1907) పుట్టాను. ఇప్పుడు చివరి దశాబ్దం జరుగుతున్నది. అందువల్ల నేను పూర్తిగా 20 శతాబ్దపు మనిషిని. ఈ శతాబ్దంలో ప్రపంచంలో, దేశంలో, నా జీవితంలో వచ్చిన మార్పులన్నిటినీ చూశాను, అనుభవించాను. అందువల్లనే నేను 20 వ శతాబ్దపు మనిషినని చెప్పుకోవడానికి గర్విస్తున్నాను" —అన్నారు 28 తేది సభలో డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి.

నెల్లూరు జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇందిరాభవన్‌లో 28 తేది జరిగిన తన సన్మాన సభలో డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డిగారు ఆనాటి స్మృతిని పునశ్చరణ చేసుకున్నట్లు వర్ణించారు. అనాటి సంఘటననేకాదు, గత డెబ్బయ్ ఏళ్ళ తన జ్ఞాపకాలను కూడా గోపాలరెడ్డిగారు వుత్తేజకరంగా, పులకితంగా, వుద్వేగపూరిత గా కంచు కంఠంతో వివరిస్తు దే అహూతులు

—కొరవ 8వ పేజీలో

పినాకిని తీరం

కాంగ్రెస్‌లోకి మరొకరు

గతవారం శ్రీ ఆనం వివేకానందరెడ్డి గారు, ఆ వ వ మాజీ ఛేర్మన్ డాక్టర్ సి హెచ్ కాంచెన్నయ్యకూడా కాంగ్రెస్ లోకి పునః ప్రవేశం చేశారు. వసుపుసిత్ను చల్లబడి జల్లగావిండబడి అధికారిక గా కాంగ్రెస్‌లో చేర్చుకోబడినారో లేదో తెలియదుగాని, మానసికంగామాత్రం వారు కాంగ్రెస్‌వాదులైపోయారు.

ఇద్దరూ తెలుగుదేశీయులే అయితే ఒక తేడా, వివేకానందరెడ్డి సంవత్సరం క్రితం వరకు తెలుగుదేశీయుడే; పూర్తిగాకాదు. అనుచరుడుగా ఆ పార్టీలో కొనసాగుతుం దిన వారు డాక్టర్ కాంచెన్నయ్య ఐదేళ్ల నుండి ఏపార్టీ లేకుండా, ఏ రాజకీయాలు లేకుండా అజ్ఞాతంగా వుంటున్న వ్యక్తి. కలబలుక్కుని చేరడంకాదుగాని, గురు శిష్యులిద్దరికీ ఒకేసారి కాంగ్రెస్‌లో చేరాలనే సంకల్పం గలగడం, నిర్ణయానికి రావడం విశేషమే!

రాజకీయాలలో కొందరు హఠాత్తుగా తారాజువ్వలా గగనానికెగస్తారు; క్షణంలో మరుగునపడిపోతారు. అటువంటి దురదృష్టవంతుడు డాక్టరు కాంచెన్నయ్య. ఆయన వెలుగుచీకట్లు ప్రాంతసంధ్యలు ఐదేళ్ళకే పరిమితం. 1981 పంచాయతీ ఎన్నికలలో ఆయన పాత్రిభవం ప్రారంభమైంది; 1983 లో పుచ్చుకతకు చేరుకుంది; 1985 అంతకు పతనాచెందింది. కాంగ్రెస్ వర్గరాజకీయాలతో వెంకటాచలం సమితి అధ్యక్షపోటీకి కాంచెన్నయ్య వంటి విద్యాధికుడైన కొత్తయువకుని అవసరం ఏర్పడింది; కోరి పిల్చుకున్నారు దాదాపు పదివేల మెజారిటీతో గెలిపించారు. ఆయన అదృష్టంకొద్దీ 1983 లో తెలుగుదేశం అధికారానికి వచ్చింది; జి. ప్ర. ప లో అప్పటివరకు కాంగ్రెస్ అనుకూలంగుండిన కప్పలు కొన్ని అటు దాటాయి; కాంగ్రెస్ మెజారిటీ కోల్పోయింది; తెలుగుదేశం అభ్యర్థిగా జి. ప్ర. ప. ఛేర్మన్ పదవి అదృష్టం కాంచెన్నయ్యగారిని వరించింది. అప్పుడు అది రిజర్వుడుస్థానం. కాని ఆ యోగాన్ని కాంచెన్నయ్య ఎంతోకాలం నిలుపుకోలేక పోయారు; హైకోర్టు అందించిన ప్రాణ వాయువుతో 1986 మార్చివరకు పదవీ ప్రాణాన్ని నిలుపుకోగల్గారు. అంతే!

కాంచెన్నయ్య వ్యక్తిగా మంచివారు, సౌమ్యుడు, సంస్కారవంతుడు, విద్యాధికుడు పల్లెల్లో పునాదిలేనందువల్ల, బలహీనుడు అమాయకుడున్నూ నందువల్ల పోరపాట్లు సహజమై, సవర్తించుకోలేక అదృశ్యమై పోయారు. మొన్నటి పర్యటనలో ముఖ్యమంత్రిగారిని కలసుకోగా కాంగ్రెస్‌లో చేరనున్నారని, ఆ విషయం జనార్దనరెడ్డి వెంకటగిరి బహిరంగసభలో కూడా ప్రకటించారని, దాని పై తాను ఆలోచించి కాంగ్రెస్‌లో చేరి జనార్దనరెడ్డి

—కొరవ 8 పేజీలో

... సంస్మరణ



Engineer G. K. REDDY
Rtd. Chief Engineer
Mechanical PWD
Andhra Pradesh.

మా ఇంటి వెలుగు, సహాయశీలి, సహృదయుడు

ఇంజనీర్ జి. కె. రెడ్డి గారు

(గునుపాటి వేణుగోపాలకృష్ణారెడ్డి)

(రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్, మెకానికల్ పి.డబ్ల్యు.డి., ఆం. ప్ర.)

పరమపదించి 30-1-91 తేదికి సంవత్సరం గడిచింది

వారి ప్రథమ వర్ధంతి

సందర్భంలో సంస్మరిస్తూ-

—కుటుంబ సభ్యులు.

జమీన్‌రైతు

అప్రజాస్వామికం

తమిళనాడులో కరుణానిధి ప్రభుత్వం కూలిపోయింది. కూలిపోయిందనడం కంటే కూల్చివేశారనడం సబబు రాజకీయ ప్రయోజనాలకు అడ్డు తగిలితే, ప్రజాస్వామ్యయుత ప్రభుత్వాలను అప్రజాస్వామికంగా కూల్చివేయడంలో పార్టీలకతీతంగా నాయకులందరిదీ ఒకే దారి అని రుజువుచేశారు ప్రధాని శ్రీ చంద్రశేఖర్!

వి. పి. సింగ్ స్థానంలో చంద్రశేఖర్ గద్దె ఎక్కిననాడే తమిళనాడు ప్రభుత్వానికి ముసలం సమీపించిందన్న వార్తలు వెలువడ్డాయి అనాడు చంద్రశేఖర్ వీటిని అభూతకల్పనలుగా కొట్టివేశారు ఒకటికి పదిమార్లు– తమిళనాడు ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేసే ఆలోచనే తనకు లేదని నొక్కివక్కాణించారు అందరూ అదమరచిన సమయంలో ఒక్కసారిగా కలంపోటు పొడిచారు.

ఎందుచేసినా, ఏ ఉద్దేశ్యంతో చేసినా ఇది నూటికి నూరుపాళ్ళు అప్రజాస్వామికచర్య; నియంతృత్వ పోకడలకు ప్రతీక. తమిళనాడు తీరప్రాంతాలలో తిష్టవేసిన ఎల్ టి టి ఇ తీవ్రవాదులను అదుపుచేయడంలో విఫలమైందన్న సాకుతో, ఈ దుశ్చర్యకు పాల్పడింది కేంద్రప్రభుత్వం. భారత భూభాగంమీద ఎల్ టి టి ఇ తీవ్రవాద కార్యకలాపాలు ఉధృతమైనమాట నిజమేకాని, అంతమాత్రానికే ఆ రాష్ట్ర ప్రభుత్వాన్ని బర్తరఫ్‌చేసి, అసెంబ్లీని రద్దుపరచి, ప్రజాస్వామిక పరిపాలనను భూస్థాపితం చేయవలసిన అవసరం వుందనుకోలేము. ఆ మాటకొస్తే ఏదోఒకరకమైన తీవ్రవాద కార్యకలాపాలకు గురికాని రాష్ట్రమంటూ దేశంలో ఏదీ మిగిలిలేదు. ఆంధ్రప్రదేశ్‌లో నక్సలైట్లు, పంజాబ్‌లో తుక్కుమిలిటెంట్లు, కాశ్మీర్ లో పాకిస్తానీ ముష్కరులు, అస్సాంలో ఉల్ఫా రాక్షసులు, బీహార్ ఉత్తరప్రదేశ్‌లలో బందిపోట్లు, గుజరాత్‌లో మతోన్మాదులు... ఈ రకంగా యావత్ దేశం ఏదోఒకరకమైన శాంతిభద్రతల సమస్యతో అట్టుడికి పోతున్నది. వీటన్నిటినుంచి ఒక్క తమిళనాడును మాత్రం వేరుచేసి చూడడం రాజకీయస్వార్థంతో, అధికారం దుర్వినియోగం చేయడం తప్ప, వేరుకాదు

తన ప్రభుత్వం మనుగడకు ప్రాణాధారమైన ఎఐఎడిఎంకె ఎమ్పీల మద్దతుకోసం, కరుణానిధికి ఆగర్భశత్రువైన జయలలితను సంతృప్తిపరచడంకోసం చంద్రశేఖర్ ఈ నిర్ణయం తీసుకున్నారన్నది స్పష్టమైపోతున్నది. పార్లమెంట్ ఎన్నికలలో తనకులభించిన ప్రజాదరణ దృష్ట్యా, తిరిగి శాసన సభకు ఎన్నికలు జరిపితే- తాను ముఖ్యమంత్రి కావడం ఖాయమనే దురాశతో జయలలిత చంద్రశేఖర్‌చేత ఈ దురాగతం చేయించింది. ఒకవ్యక్తి పదవీకాంక్షను తీర్చడానికి, ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాలను నాశనంచేయడం ఎప్పటికీ సమర్థనీయం కాదు తమిళనాడు ప్రభుత్వాలు కేంద్ర ప్రభుత్వ కన్నెర్రకు గురికావడం ఇది నాలుగవసారి. ఇప్పటికి మూడుసార్లు ఆ రాష్ట్ర ప్రజలు తదుపరి ఎన్నికలలో కేంద్ర నిర్ణయానికి తమ నిరసన తెల్పుతూ తీర్పుచెప్పారు. అయినా నాయకుల బుద్ధివక్రత మాత్రం మారడంలేదు

కాశ్మీర్‌లో ఫరూఖ్ అబ్దుల్లా ప్రభుత్వ రద్దుసమయంలో వి. పి. సింగ్‌ను, ఆంధ్రప్రదేశ్‌లో గవర్నర్ రామ్‌లాల్‌ను నోటికొచ్చినట్లు విమర్శించిన చంద్రశేఖర్, ప్రజాస్వామ్య ఉపన్యాసాలు దంచిన చంద్రశేఖర్- తన ఇప్పటి చర్యను ఏవిధంగా సమర్థించుకుంటారో తెలియదు; ఆ సమర్థన ఏరూపంలోవున్నా ఆత్మవంచనే అవుతుంది!

జరిగిందేదో జరిగిపోయింది- అసెంబ్లీ రద్దుద్వారా తాను చేసిన తప్పిదానికి సత్వర అసెంబ్లీ ఎన్నికల ప్రకటనద్వారా ప్రాయశ్చిత్తం చేసుకోవడం ప్రధాని ధర్మం. తీవ్రవాదుల అదుపుకు కఠినచర్యలు తీసుకొంటూనే, కరుణానిధి తప్పిదాలను ప్రజలు తీర్పుకు వదిలితే, చేసినపాపం కొంతైనా తీరుతుంది.

జమీన్‌రైతు

31–1–1941

16 పేజీలు అణా

పల్లెటూళ్ళు

పూర్ణాపాశ పోస్టు

ఈ వానలు తత్వరాలను భక్షిస్తున్నారా యేమిటి?

ఇల్లాలు

ఇల్లాలు చూడక పుణ్యమూ అన్నట్టు తండ్రి బ్రతికుండగానే ఇల్లాలినివదలి పొంచూటుపరతిని వివాహమాడిన తహసీలుదారయ్య ఎంత పీతిని బోధిస్తాడో?

నాయుడుపేట జూలుం

సూచన దు వేయటోతే ఆ బాలుని నిరాకరించడమేగాక దారితో చెప్పుతున్నందుకు హెడ్‌కానిస్టేబిలెందుకు ఆలా ఒరకలాడే పక్కీరయ్యమీదకు?

రాజుపాళెం దుర్గంధం

పంచాయతీ ఆఫీసరుగారికి!

కాలానలేకపోయినా కలరా రోజుల్లోని అమావాస్యనాడైనా దీపాలేవీ!

నమ్మటలేదే! ఈ పదమందికిరొంచి మందిక్కడాని ఉన్న దుగ్గల మందు గుడుగు ఇ ప్రవాహమును మార్చింద వయ్యా, రావ! రావ! ఆ దుర్గ ఎప్పు గుంటలో జాలందక్కడే పూడ దారి పీలులేదే. వయసేవి అహోరాస్యనాడు అయిదుగంటలకు తమడవచ్చిన అర్ధ మౌతుంది. యేమి ధర్మపాలనయ్యా మీది. దేముడా! నీవైనా రక్ష్యతరవ రాదా?

రేబాల పంచాయితీ

వరికోత దినాల్లో స్పీకర్లను ప్రెసి

50 ఏళ్ల క్రితం ఈ వారం

డెంట్ స్వంతకార్యానికి వినియోగించి బిమ్మడం, వెలిగించడం తుంగల్లో తొక్కవచ్చునా అని నా సందేహం?

బుచ్చి – పోస్టు

స్టాంపుల అమ్మించినవల్ల సుబాన్ ఖాను మాదిరి మాయంకావుగదా?

గూడూరు హెడ్మాష్టరుమీదకు

అభినవ భీమసేన దేశరడ్డి శేషారెడ్డిగారి పుత్రుడు హటోత్కచుడ్ని హెడ్మాష్టరు మిట్టాడని, అదివిని భీమ

సేయుడు ఉగ్గుడి హెడ్మాష్టరుమీదకు వచ్చి బోకముబోట్ల అయిం దట.

నెల్లూరు ముచ్చట్లు

కలరా

అత్యంత తీవ్రంగా కొద్దిగా వున్నది. ఇప్పటికి 20 మందికి తగిలింది. ఇందులో లోకాలాట్లు 11 మంది మాత్రము, 20 లో 6 మాత్రము చని పోయిరి. కానిలో పులిం సుబ్బులురెడ్డి గారొకరు 6000 మందికి సూదిమందు వేయుటకు పల్లెల్లో అక్కడక్కడా కొద్దిగొద్దిగావుంది ఇందువల్ల వరికోతలు దాలనుటకు ఇబ్బంది కలిగింది. కొన్ని తోట్ల మనిషికి 1-0-0 కూలి ఇచ్చి భోజనంపెట్టికూడా వరికోతకోయించుకుంటున్నారు.

వైస్ ఛైర్‌మెన్

మున్సిపల్ చేర్‌మెన్ ఎన్నిక 38 తేదిన జరిగింది. సుంకు చెంగన్నను ఎన్నుకొన్నారు. చేర్‌మెన్ 6 వ తేదినహా, మాజీ వైస్‌చేర్‌మెన్ పెనుబోలు సుబ్బయ్య 10. 11 తేదులలోను, సత్యాగ్రహం చేస్తారుగాన ఆ రెండు రోజులు చెంగన్నగారే కొంతకాలంనిర్వహించవలసి వుంటుంది. కమీషనరు, చంగన్న, ఇద్దరూ ఒకేతత్వమువారు. ఎట్లా నిర్వహిస్తారో?

ఎన్టీఆర్ పిచ్చిప్రేలాపనలు మానడా?

మాజీ ముఖ్యమంత్రి శ్రీ ఎన్ టి రామారావుకు ఇంకా అసందర్భ ప్రేలాపనల పిచ్చి వదలినట్లులేదు రాజకీయాలలో పదేళ్ళ అనుభవం సంపాదించిన తర్వాత కూడా వెనుకటి ప్రాచీనతోంచి మారినట్లు లేదు లేకుంటే ఎక్కడి ఐక్యరాజ్యసమితి- ఎక్కడి ఎన్టీ రామారావు! ఇరాక్, అమెరికా యుద్ధంపై వ్యాఖ్యలు చేయవచ్చుకాని, తనకు అవకాశంయిస్తే పీరిద్దరిమధ్య సంధి కుదుర్చగలనని చెప్పడం ఎగిరిలోప్రాయంగా లేదా? ప్రపంచ రాజకీయాలపై అణుమాత్రం పరిజ్ఞానంలేని ఎన్టీ రామారావు తన అజ్ఞానం ప్రదర్శించుకోవడానికి తప్ప, ఎందుకిట్లా మాట్లాడడం? తన పాలనలోని నక్సలైట్లను మార్చలేనివాడు ఎక్కడో సుదూరదేశాలలోవున్న ప్రపంచ నాయకులలో పరివర్తన తెస్తాడా?

ఒకప్పుడు ఎన్టీఆర్, కాంగ్రెస్‌ను వేలెత్తి చూపించి, ఆంధ్రుల ఆత్మగౌరవం దెబ్బతింటున్నదని వాపోయేవాడు; ఇప్పుడు ఎన్టీరామారావువల్ల తెలుగుజాతి నవ్వులపాలౌతున్నది. ఇప్పటికైనా ఆయన తన ప్రేలాపనలుమాని, పరిణతిచెందిన రాజకీయవాదిలాగా వ్యవహరించాలని కోరుతున్నాను.

నెల్లూరు —ఎం. వెంకటేశ్వరరావు

మునిసిపాలిటీ మూత్రశాలల రోత

నెల్లూరు వడిరోడ్డున తిప్పరాజుసత్రం దగ్గరవున్న మునిసిపాలిటీ మూత్రశాలం ఎంత భయంకరంగావుంటో వర్ణించలేము. మానవమాత్రుడు అక్కడ అడుగుపెట్టలేడు ట్రంకురోడ్డుకు వచ్చిపోయేవారు, అర్జంటుగా అల్పాచమనం చేయాలంటే ఏ సందుకు పరుగుపెట్టాలి? ట్రంకురోడ్డునే ఉన్నదే అంతరోత వర్ణించలేని ఇతర చోట్లనున్న వాటిని వర్ణించడానికైనా ప్రాతినిధ్యం అని అనుమానంగా వుంది

జయరామ ఊర్లమంది వర్ణించలేని రీతిగా టౌనులో మూత్రశాలలు సంస్కరించాలని కమీషనర్‌గారిని వేడుకుంటున్నాం.

ప్రొద్దుటూరు —వి. శివరాం

జనవాణి

ఎన్టీ బొమ్మ చుట్టూ ప్రదక్షిణం చేయాలా?

ట్రంకురోడ్డు శాసన ఒకవైపు ఉత్తరాంధ్ర స్తూపం; ఇంకొక ప్రక్క ఎన్టీ బొమ్మ మధ్యలో గుర్రం-గుర్రప్ బళ్ళ ఎక్కువాయించే రేకలదడికైతే ఆంధ్ర స్తూపం ప్రక్కన హోటళ్ళ వాళ్ళు పుల్లాకులు విసిరేస్తున్నారు వాటిని ఆరగించడానికి గోమాతల గుంపులు చేరి వుంటాయి. వాటిని తప్పించుకొని నడవడం సాధ్యంకాదు. ఎన్టీ బొమ్మచుట్టూ ప్రదక్షిణం చేయడం పాదచారులకు తప్పడంలేదు

కమీషనర్‌గారూ. పుల్లాకులను ఎత్తి వేయించడం, మీచేతకాదు. కనీసం గడ్డంగడివాడు కట్టిన రేకలదడిలో ఒక చిన్న కంత అయినా పెట్టించండి మా

—కారవ 8 పేజీలో


షాపురూములు బాడుగకు యివ్వబడును

నెల్లూరుటౌను ట్రంకురోడ్డులో Co-op సెంట్రల్ బ్యాంకు ఎదురుగా J. L. కాంప్లెక్స్‌లో షాపురూములు బాడుగకు కలవు. కావలసినవారు ఈ క్రింది అడ్రసులో సంప్రదించండి—

PHONE : 26729

J. L. నారాయణ అసోసియేట్స్

ట్రంకురోడ్డు, నెల్లూరు..



ONIDA 21

ONIDA CTV/VCR

SOLIDAIRE

CTV/ B & W TV

BUSH

CTV/B & W TV

Authorised Dealers :

Sales & Service

Phone : 2[illegible]991

SRIDEVI AGENCIES

Near Corporation Bank,

Trunk Road, Nellore 524 001.

ప్రొద్దుటూరు సులభ వాయిదాల పద్ధతిపై ఏర్పాటు చేయబడును

ఏజిల్లాకూలేని ఆధునిక ఆస్పత్రి నెల్లూరు 'అపోలో'!

వ్యాయుక్తంగా ఖరీదైన వూటలో 21 రకి ఉదయం అపోలో గా పేరు మార్చబడిన ఆస్పత్రిని చూడటానికి వచ్చిన ప్రముఖులైన అపోలో ఆస్పత్రుల చైర్మన్ డాక్టర్ ప్రతాప్ సి రెడ్డి. ఏప్పుడో అవసరం అనుకుంటే శ్రీ పి ఓబుల్‌రెడ్డిం సమక్షంలో ఆస్పత్రి భవనాన్ని లాభాపేక్షయాగా ప్రారంభించారు. మరొక కారణం, పరిసరాలలో రోగులకు వైద్యసేవలందించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.

వైద్యానికి సంబంధించి, రాష్ట్రంలో ఏ పట్టణ కేంద్రానికీ లభించని వైద్య సమాచారాలు నెల్లూరుకు అందజేయటాన్ని ఆస్పత్రి ప్ర. ఇక్కడ డాక్టర్‌గా వుంటూ ఇండియాకు తిరిగివచ్చి, స్వతంత్రంగా ఒక అధునిక ఆస్పత్రి పెట్టినవారి సంఖ్య తొంభై. డాక్టర్ వి గోపాలరెడ్డి ఎంపెక్టెడ్ వ్యవసాయి గోపాలరెడ్డి చిత్తూరుజిల్లా వాగలాపురం వాసి నెల్లూరు జిల్లా కలిగివారైనా ఉన్నారు. ఆయనతో అప్పట్లోనే శ్రీ పి. కృష్ణారెడ్డి, స్వర్గీయ రమణారెడ్డి కలిశారు. మొదట్లో ప్రాజెక్ట్ అంచనా వ్యయం కోటి 80 లక్షలు మాత్రమే మరుపురోజుల్లో నెల్లూరు స్పెషల్ స్కూలు ఎదురుగా, స్థలసేకరణ జరిపి, నిర్మాణం ప్రారంభించారు. అయితే అనుకున్న సమయంలో ఆస్పత్రి నిర్మాణం పూర్తికాలేదు. ఈలోగా ధరలు పెరిగిపోయాయి. వైద్యశాస్త్రంలో వచ్చిన మార్పులకనుగుణంగా కొన్ని మార్పులు చెయ్యవలసిన ఆవశ్యకత ఏర్పడింది. పెట్టుబడి పెరిగింది. రుణంలో నిర్మాణం పూర్తిచేసుకొని అపోలో ఆస్పత్రులు పెట్టుబడిలో కొంత స్వామ్యంతో ఈ ఆస్పత్రికి ఒక పరిపూర్ణ రూపం తీసుకొనివచ్చారు. 3 కోట్ల రూపాయల వ్యయంతో, ఎ ఐ డి సి, ఎస్ ఎఫ్ సి ఆర్థికసహాయంతో నిర్మాణం పూర్తయింది.

ఆస్పత్రిలోపలి పరికరాలు, పరిసరాలు పరిశీలిస్తే ఇది నెల్లూరులోనే నెలకొన్న సంస్థా అన్న సందేహం కలుగుతుంది. అంత అధునాతనంగా, ప్రపంచవ్యాప్తంగా తీసుకొచ్చారు దాన్ని మొత్తం పరికరం సుశిక్షితులైన రెండువందల మంది ఔట్ పేషంట్లను రోజూ పరీక్షించే సదుపాయాలు ఉన్నాయి. మద్రాసు ఆస్పత్రి ఏమాత్రం తీసిపోని వైద్యపరికరాలు తెప్పించారు ముఖ్యంగా విదేశాలనుంచి తీసుకొని వచ్చిన రోగులకు అవసరమైన రయాసిస్ పరికరం కూడా వుంది. ఒకప్పుడు లంకా సిటీ, కార్డియాలజీ, పెరిఫెరీ వేస్కులర్ వ్యాధులకు మద్రాసు వెళ్లారు నెల్లూరు వాసి రవ్వవట్టడాలలో రుణపడి వైద్యపరికరాలు తెలుసుకోవడం నిజంగా పెద్ద సాహసమే.

ఆపరేషన్ థియేటర్ మద్రాసు అపోలో కేమాత్రం తీసిపోదు వైద్యులకు దెందిన కేరిల్, స్విట్జర్లాండ్ నుంచి వచ్చిన లవా 20 వేల లంగ్స్ కెపాసిటీ బ్లడ్‌కు సర్జికల్ క్లాత్ బెల్ట్స్, మైక్రో సర్జరీ పరికరాలు, వెంటిలేట్లు అమర్చారు అపరేషన్ థియేటర్‌లో!

రుణాస్పత్రిలో ప్రత్యేకంగా పేర్కొనాల్సిన పరికరం అధునిక పరికరం. స్విర్జర్లాండ్ నుంచి దిగుమతిచేసిన 'ఆమెడా అమెలెట్ ఇంకుబేటర్' అప్పుడే పుట్టిన పసికందులకుసంజీవనిలాంటిది. 'సొనికైడ్ ఎవ్ ఎం 7 ఎల్' అనే ఇంగ్లండ్ పరికరం కూడా ప్రత్యేకమైనది. గర్భిణీ స్త్రీలకు సిజేరియన్ అవసరమా కాదా అన్న విషయాన్ని ఈ పరికరం ఖచ్చితంగా చెప్పివేస్తుంది.

ఈ పరికరాలతోపాటు, వైద్యసంబంధమైన 14 విభాగాలలో ప్రత్యేక నిపుణులను నియమిస్తున్నారు. కార్డియాలజీ వంటి కీలక విభాగాలతోపాటు. కన్ను, పన్ను, లకు సంబంధించిన డాక్టర్లుకూడావుంటారు. విదుకాక, మద్రాసు, హైదరాబాదు అపోలో ఆస్పత్రుల నుంచి తరచు స్పెషలిస్టులు వచ్చిపోతుంటారు.

ఈ ఆస్పత్రివల్ల నెల్లూరీయులకు మరొక అదనపు సౌకర్యం ఏమిటంటే. మనకు వచ్చిన డాక్టర్లకేగాక మరో ఇక్కడ అవసరమైన వైద్యపరీక్షలు, ఇతర చికిత్సలు చేయించుకోవడ్డు రీడికి మాడికి మద్రాసుకు పరుగెత్తాల్సిన అవసరాన్ని చాలావరకు తగ్గిస్తుంది.

అస్పత్రిలో రోగులు సగటు రోగినుంచి ఖరీదైన వైద్యంవరకు ఎవరికి తగిన స్థాయిలో వారికి అనుగుణంగా పెట్టారు. ఇనరల్ వార్డులో వరుసకు రోజు వదిహేను రూపాయలు; సాధారణ ఏసీలూ అయితే అదనపు ఖర్చు ఇరవయ్యి రూపాయలు. ఇక ప్రైవేట్ రూములు ఏసీ, నాన్ ఏసీ, కార్డియాలజీ, పెరిఫెరీ వేస్కులర్ వ్యాధి విభాగాలలో ఇరవయ్యి రూపాయలు నుంచి ఎనభై రూపాయలవరకు ఉన్నాయి. ఇక ఐసీయూ, సీసీయూ, ఎన్‌ఐసీయూ, ఎమర్జెన్సీ వార్డులలో ఒక్కొక్క పడకకు రోజుకు వంద రూపాయలు వసూలు చేస్తారు.

ఈ ఆస్పత్రిలో ఇంకా ఎన్నో ప్రత్యేకతలున్నాయి. ఇక్కడ ఎమర్జెన్సీ కేసులకు ఎటువంటి ముందస్తు డిపాజిట్ అవసరంలేదు. ఆస్పత్రి ఆవరణలోనే ఒక ఫార్మసీ, ఒక ఫ్రూట్ జ్యూస్ సెంటర్ ఏర్పాటుచేశారు. ఆస్పత్రి ఆవరణలోనే ఒక ఎస్‌టీడీ బూత్ కూడా ఏర్పాటుచేశారు. ఆస్పత్రి ఆవరణలోనే ఒక ఎస్‌టీడీ బూత్ కూడా ఏర్పాటుచేశారు.



నెల్లూరు అపోలో ఆస్పత్రి ఎగ్జిక్యూటివ్ సభ్యులకు శుభాకాంక్షలు తెలుపుతున్న అపోలో ఆస్పత్రుల సముదాయపు చీఫ్ మెడికల్ డైరక్టర్ ప్రతాప్ సి రెడ్డి. వేదికపై నెల్లూరు అపోలో చైర్మన్, పార్లమెంటేరియన్ పి ఓబుల్‌రెడ్డి శ్రీ ఉమారామ్మిరెడ్డి అగదేష్‌రెడ్డి

నెల్లూరు ఇరిగేషన్ సర్కిల్ ఆఫీసురాత శాశ్వతంగా తాత్కాలికమేనా?

నెల్లూరు పెన్నార్ సర్కిల్ 'ఎంపిరరం' స్థాయిలో 87 ఏళ్ళనుంచి పనిచేస్తోంది. అక్కడ పనిచేసే ఉద్యోగులు కూడా 'కాస్మోపాలిటన్'! ఆంధ్రరాష్ట్రం ఏర్పడిన తొలిదినాలలో, 1954 లో నెల్లూరు సర్కిల్ పేరుమార్చి కార్యాలయం తెరిచారు అప్పట్లో నెల్లూరు, చిత్తూరు, కడపజిల్లాలు మూడింటికి కలిపి ఎడొక్కటే ఎస్ ఇ ఆఫీసు పోనుపోను పాత్రవిస్తరించడంతో మొదట్లో దీనిలో భాగమే. ఆ తరువాత, అత్యవసరంగా సర్కిల్ ఆఫీసును ఏర్పాటుచేశారు.

ఈ సర్కిల్ ఆఫీసు పరిధిలో నెల్లూరు, ప్రకాశం జిల్లాలలోని 4 డివిజన్లు, 12 సబ్ డివిజన్లు, 30 సెక్షన్లు ఉన్నాయి. ఈ సర్కిల్ ఆఫీసు పరిధిలో 1,200 చదరపు కిలోమీటర్ల ఆయకట్టు ఉంది. ఈ ఆయకట్టుకు సాగునీరు అందించడానికి 3 రిజర్వాయర్లు, 4 చెరువులు, 2 ఆనకట్టలు, 2 ఎత్తిపోతల పథకాలు, 2 ఎత్తిపోతల పథకాలు, 2 ఎత్తిపోతల పథకా

నెల్లూరు వచ్చేముఖ్యమంత్రికి విశిష్టకుడు

జనార్దనరెడ్డి

ముఖ్యమంత్రి శ్రీ ఎన్. జనార్దనరెడ్డి రేపు (2 తేది) సాయంత్రం నెల్లూరు వస్తున్నారు. రాలా షార్ట్ విజిట్. రేణిగుంటలో దాను ఎర్పాటుచేసిన పి. ఎం. స్కూలును సందర్శించి కారులో సాయంత్రం 7గంటల ప్రాంతంలో నెల్లూరు చేరుతారు. ఎమ్మెల్యే శ్రీ రెడ్డి కుమార్తె కళ్యాణోత్సవం 3తేది ఉదయం జరగనున్నందువల్ల, ముందుగానే ఆ సందర్భంగా అక్షింతలు వల్లలాసి తర్వాత ఇందిరాభవన్‌లో కార్యక్రమం పెండలి శ్రీ ఉదయం ఫన్కు స్నూలు ఎమ్మెల్యే శ్రీ పెంచలయ్య కుమార్తె వివాహ సందర్భంలో ఆయన ఆశీస్సులు అందిస్తున్నారు. రాత్రి 9.25 కి చార్మినార్ ఎక్స్‌ప్రెస్‌లో హైదరాబాద్‌కు వెళ్తారు.

. . .

ముఖ్యమంత్రి శ్రీ జనార్దనరెడ్డి 2 తేది సాయంత్రం ఇందిరాభవన్‌లో పాల్గొననున్న కార్యక్రమం సభను క్రమశిక్షణాయుతంగా నిర్వహించటానికి సహకరించవలసి డిసిసి అధ్యక్షుడు శ్రీ ఆనం సంజీవరెడ్డి పరిసరి విజ్ఞప్తి చేస్తున్నారు.

ముఖ్యమంత్రి మెహర్బానీకోసం ఏనుగుతో ఊరేగింపు పూలమాలలతో, ఇందిరా బాద్ నినాదాల పేరుతో వెర్రికేకలు పెట్టి త్రోపులాటలకుదిగి ఇందిరాభవన్ పవిత్ర వాతావరణాన్ని కలుషితం చేయవద్దని; క్రమశిక్షణగల కార్యకర్తలుగా జనార్దనరెడ్డిగారికి సంస్కారవంతమైన రీతిలో స్వాగతంచెప్పి, ఆయన చెప్పే మంచి మాటలు వినాలని సంజీవరెడ్డిగారు కోరుతున్నారు.

వేదగిరి సీతారామాచార్యులు

శ్రీవత్సల జ్యోతిషాలయం

పవ్వేరు గ్రామం

బుచ్చిరెడ్డిపాలెం మండలం.

జాతక, ముహూర్త, వాస్తు. అన్ని రకముల శాంతులు, యంత్ర ములకు సంప్రదించండి.

బ్రాంచి :- శ్రీ కోదండరామస్వామి దేవాలయంవద్ద, బుచ్చిరెడ్డిపాలెం.

హోమియో వైద్యం

సరియైన హోమియో చికిత్స కొరకు

నెల్లూరులో సంప్రదించండి.

డా॥ ఎస్. ప్రవీణ్ కుమార్

DHMS, MBS (OSM)

వర్తక సినిమా హాలు ఎదురుగా

ట్రంకురోడ్డు నెల్లూరు

వేళలు : ఉ॥ 10 గం॥ నుండి

మ॥ 2 గం॥ వరకు

ప్రతినెల మొదటి శనివారం

అక్షర జ్యోతి

బ్యానర్లు - జెండాలు వాల్ స్టెన్సిల్స్ తయారై యున్నవి-వెంటనే తెలివరి సంప్రదించండి : ఫోన్ : 24592

ముని ఆర్ట్స్

Regd UNIT

సంతపేట, నెల్లూరు-1.

వైట్ & బ్లాక్ మార్బుల్ శిల్పాలు-శిలా ఫలకములు వెల్‌కం గేట్లు —ఎగ్జిబిషన్ మోడల్సు తయారుచేయువారు.

కాంగ్రెస్-టి. డి. పి. బ్యానర్లు - జెండాలు బాడ్జిలు రెడీస్టాక్ కలవు

— చెల్ల నేరదు —

నా క్లయింట్ అల్లూరు గ్రామం శ్రీ తవ్వా వెంకటకృష్ణయ్యగారి భార్య శ్రీమతి తవ్వా రమాదేవి యావన్మందికి తెలియచేయునదేమనగా ఆమెకు మామ శ్రీ, మైనరు, వెంకటదుర్గ పవిత్ర పేర స్వామి అయ్యవ్ప త్రీటర్స్ గాంధీనగర్‌నందు 30 అంకణముల విస్తీర్ణం గల ఖాళీ స్థలం వున్నది. దానిని మేము ఎవ్వరికి విక్రయించలేదు. అమ్మెేరకు గాని ఇతరులు ఎవ్వరుగాని అమ్మటకు గాను టకు లేదు అడుమానములు గాని వుక్కు లేదు ఎవ్వరైనా అట్లు పరాధీనము చేసినచో చెల్లనేరదు అందుమీద మేముతీసుకొనబోవు క్రిమినల్, సివిల్ చర్యలకు బాధ్యులగుదురు.

ఎస్. యేసుదాస్,

అడ్వొకేట్.

సి ఎం సమక్షంలో స్టేట్ బ్యాంక్ పంపకాలు

నెల్లూరు జిల్లాలోని 16 స్టేట్ బ్యాంక్ బ్రాంచిలు తమద్వారా ఋణాలు పొందిన 376 యూనిట్లను వి ఆర్ హైస్కూల్ మైదానంలో 20 తేది ముఖ్యమంత్రి శ్రీ ఎన్. జనార్దనరెడ్డి సమక్షంలో పంపిణీ చేశాయి. ఇందులో మోటార్లు, ఎద్దులబండ్లు, చేపల వడవలు, వలలు, రిక్షాలు తదితరాలు వున్నాయి. నెల్లూరు మెయిన్ బ్రాంచి మేనేజర్ శ్రీ పి. చిన్నాజి ఈ పథకాల పంపిణీ, ప్రదర్శనా కార్యక్రమం నిర్వహించారు. రీజనల్ మేనేజర్ శ్రీ ఆర్. వైద్యనాథన్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

డా. రాజగోపాల్ రెడ్డికి కొచ్చిన్ ఆహ్వానం

నెల్లూరు సెక్సాలజిస్ట్ డాక్టర్ ఇరాజగోపాలరెడ్డిగారికి కేరళ రాజధాని కొచ్చిన్‌లో ఫిబ్రవరి 10 తేది జరుగనున్న ''ఇండియన్ అసోసియేషన్ ఫర్ ది స్టడీ ఆఫ్ 'సెక్సువల్ ట్రాన్స్‌మిటెడ్ డిసీజెస్'' జాతీయసదస్సులో ''ప్రిన్సిపల్ ఆఫ్ సెక్స్ థెరపీ ' అనే అంశంపై అతిథి ప్రసంగం చేయటానికి ఆహ్వానంవచ్చింది.

'సమాచారశాఖ తప్పేమీలేదు'

ముఖ్యమంత్రి శ్రీ ఎన్. జనార్దనరెడ్డి వెంకటగిరి పర్యటన సమయంలో సమాచార శాఖ విలేఖరులను గాలికి వదిలేసిందని, కడుపుమాడ్చిందని గతవారం మేము వ్రాసిన వార్తపై డి పి ఆర్ ఒ శ్రీ ఎం రామమూర్తి ఒక వివరణ ఇచ్చారు. తమ వద్దలో విలేఖరులకు అవసరమైన వసతులన్నీ సమకూర్చామని, ఎవరికీ ఏ లోపం చేయలేదని ఆయన చెప్తున్నారు.

సమాచారశాఖకు '' శాస్త్రపరం '' గా విధుల నిర్వహణతోపాటు, కొద్దిగా లౌక్యం సైతం అవసరమండీ!

పి వి నాయుడుగారికి రాష్ట్రపతి అవార్డు



నెల్లూరీయుడు, హైదరాబాద్ హెడ్‌క్వార్టర్స్ డిఐజి శ్రీ పి. వి నాయుడుగారికి ఈ సంవత్సరం రాష్ట్రపతి పతకం లభించింది. ఇండియన్ పోలీస్ మెడల్‌గా పిలవబడే ఈ పతకం, పోలీసులాఖలో అత్యుత్తమమైనది. రిపబ్లిక్ దినోత్సవాల సందర్భంగా కేంద్రప్రభుత్వం ఈ పతకం ప్రకటిస్తుంది.

శ్రీ పి. వి. నాయుడు నెల్లూరుజిల్లా విడవలూరు గ్రామస్తుడు నెల్లూరులోని విద్యనభ్యసించి, తిరుపతి వెంకటేశ్వర విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీరింగ్ చదివారు. 1972 లో ఐపిఎస్‌కు సెలక్టయ్యారు.

నాయుడుగారిది విశిష్టమైన ఉద్యోగ జీవితం. కరీంనగర్, నిజామాబాద్ మెదక్ జిల్లాల ఎస్ పి గా; నేషనల్ పోలీస్ అకాడమీ అసిస్టెంట్ డైరెక్టరుగా; కరీంనగర్, అనంతపూర్ డి ఐ జి గా వివిధ హోదాలలో, అత్యంత క్లిష్టమైన బాధ్యతలను ప్రతిభావంతంగా నిర్వహించారాయన నక్సలైట్ల అదుపులో, రాయలసీమ గ్రామకక్షల నివారణలో ఆయన కృషి శాఖాపరంగా ఎంతో ప్రశంసలందుకున్నది ఉద్యోగ నిర్వహణలో ఆయన సాధించిన ప్రశంసా పత్రాలు ఎన్నో లెక్కలేదు వాటన్నింటికి కలికితురాయి వంటిది ఈ రాష్ట్రపతి పతకం. నేషనల్ పోలీస్ అకాడమీలో ఆయన క్యాడెట్లకిచ్చిన శిక్షణ అత్యుత్తమమైనదనిచెప్తారు. ఆయన వయస్సు 42 సంవత్సరాలే ఆగస్టు 15 తేది ఢిల్లీలో రాష్ట్రపతిచేతుల మీదుగా ఈ అవార్డు అందజేస్తారు.

చిన్నవయస్సులోనే జాతీయస్థాయి అవార్డు పొందిన నాయుడుగారిని మనసారా అభినందిస్తున్నాము

పట్టపగలే దొంగతనాలు

నెల్లూరులో పట్టపగలే దొంగతనాలు ప్రారంభమయ్యాయి

25 తేది పగలు 12.30 - 1.30 మధ్య జర్నలిస్టుకాలనీ పార్కు అనుకొని వున్న దేవళ్లలో కాపురముంటున్న శ్రీ పి. కోదండరామయ్య కుటుంబమువారు తలుపుకు తాళాలేసి బైటకుపోయి వచ్చేలోగా కిటికీ ఊచలు తీసివేసి లోపల రూములోని నాగవారంతోటి పూజరెడికి బీరువా తలుపుతీసి బంగారునగలు, నగదు 20 వేల రూపాయలు పైబడినసొత్తును అపహరించుకొనిపోయారు.

సరస్వతీనగర్‌లో కూడా ఒక యింటి తాళం పగులగొట్టి పట్టపగలే పాతికవేల రూపాయలు దోచుకొనిపోయారట. ఏది అయినా తీయకుండే టవున్ లో పగటి దొంగతనాలు కూడా మితిమీరిపోతాయి.

జర్నలిస్ట్ కాలనీలోని పార్కు అలనా పాలనా లేకుండా ఒక అడవిలాగ వుందని రెండువారాల క్రితం వ్రాశాము అది నిరుపయోగమైన పార్కు. గేట్లు తీసి ఎన్నిసంవత్సరాలైందో తెలియదు. దానికి వెంటనే తీసుకోవాలి. ఒక గార్డనర్ వున్నట్లున్నాడుకాని పార్కును దక్కగా నిర్వహించడానికి కాదు. పార్కును పిల్లలుగాని పెద్దలుగాని ఎవరూ వుపయోగించు

కోవటంలేదు ఇటువంటి దొంగతనాలకు ఉపయోగపడటానికి తప్ప. ఆ జాలం నీకి నిరుపయోగమైన ఆ పార్కును వెంటనే తొలగించడం అవసరం. కొత్త కమీషనరుగారు ఒకసారి ఆ పార్కు మొఖం చూసి వెంటనే తగిన చర్య తీసుకోగలరని ఆశిస్తాము

సాయిబాబా మాంటిస్సోరి వరిశాల ప్రిన్సిపాల్ డైరెక్టర్ డాక్టర్ వి. కోటేశ్వరమ్మ కావలి జవహర్ భారతి తెలుగు శాఖాధిపతి డాక్టర్ జి. వి సుబ్బరాయుడు వక్తగా నూరుశోభలు ప్రసంగించి కవిత్రయ అవార్డును స్వీకరిస్తారు.

కవిత్రయ జయంతులు

కవిత్రయ జయంత్యుత్సవాలు 9, 10, 11 తేదులలో నెల్లూరు టౌన్‌హాలులో జరుగుతాయి. డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డిగారు ఉత్సవాలు ప్రారంభిస్తారు. అనంతపురం ఆకాశవాణి స్టేషన్ డైరెక్టర్ డాక్టర్ ఆర్. అనంత పద్మనాభరావు,

మరణం

రాజకీయాలు అప్పరాని మాజీ యంయల్. సి శ్రీ మాదాసు గంగాధరం తండ్రి సీతారామయ్య (70) 28 తేదిన కాలధర్మం చెందారు గంగాధరంగారి కుటుంబానికి మా సానుభూతి.



నెల్లూరుకు శ్రీ నేదురుమల్లి జనార్దనరెడ్డిగారు ముఖ్యమంత్రిగా మొదటిసారి అడుగిడినపుడు స్వాగతం పలుకుతున్న మొదటి బ్యానర్ రెడ్డి & రెడ్డి వారిదే.

బాడుగకు ఇల్లు కావలెను

3 బెడ్ రూములు లేక 4 బెడ్ రూములు (అటాచ్డ్ బాత్ రూములతో) వుండి అన్ని ఆధునిక వసతులు గల ఇల్లు బాడుగకు కావలెను. ఆసక్తిగలవారు సంప్రదించండి.

ఫోన్ నం: రెసిడెన్స్ 23765

,, ఆఫీసు 24625

ట్రాక్టర్లు అమ్మబడును

1985 మోడల్ మేసీఫెర్గూసన్

హైడ్రాలిక్ టిప్పింగ్‌తోవున్న ట్రక్ కలిపివున్న

మంచి రన్నింగ్ కండిషన్ కలిగిన రెండు ట్రాక్టర్లు అమ్మబడును.

వివరాలకు :

మేనేజర్, మాధవ్ థియేటర్

ఫోన్ : 27119

శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామివారి దేవస్థానం

కొండబిట్రగుంట బోగోలు మండలం, నెల్లూరుజిల్లా

బహిరంగ వేలం ప్రకటన

పొలమ్మ సత్రముకొని వదిపోయిన చేకుదంతులు-89 నెంబర్లు: పదిపోక వనములోనే నిలిచివున్న చేకు దంతులు 16 నెంబర్లు, చేకు దూంములు 2; 24.1.91 తేదిన పాటదారులు పాల్గొననందున మరలా 11.2.91 తేదిన మధ్యాహ్నం 3.30 గంటలకు సదరు దేవస్థానము కార్యాలయమువద్ద దేవాదాయ ధర్మాదాయశాఖ అధికారులు పర్యవేక్షణలో పాట జరుపబడును ధరావత్తు రు 2000/-లు చెల్లించి పాటలో పాల్గొనవలెను. పాట తెగినవెంటనే హెచ్చుపాటదారుడు తాను పాడిన హెచ్చుపాట మొత్తమును పూర్తిగా చెల్లించవలెను డిపార్టుమెంటు వారి ఆమోదము ఉత్తర్వులు పొందిన పిదప హెచ్చుపాటదారుడు స్వంత ఖర్చుతో పాడిన వుదువులు తీసుకొనబోవు నిర్ణయము. సరి అయినపాట రానిపోయినయెడల, ఏ కారణం చెప్పకయే పాట వాయిదా వేయుటకుగాని, నిలుపుదల చేయుటకుగాని దేవస్థానమునకు అధికారము కలదు మిగిలిన వివరముల వేలంపాట సమయమున తెలుసుకొనవచ్చును.

ఆర్. సత్యనారాయణ

ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు

జిల్లా ప్రజలపై జనార్దనరెడ్డి కురిపించిన వరాల వర్షం

తనను ఈ జిల్లా ప్రజలే ముఖ్యమంత్రి పదవి అలంకరించే స్థాయికి తెచ్చారని ముఖ్యమంత్రి శ్రీ ఎన్. జనార్దనరెడ్డి తన నెల్లూరు జిల్లా పర్యటనలో అడుగడుగునా పదేపదే చెప్పారు. అడిగినవన్నీ తీరుస్తానని హామీ ఇచ్చి వెళ్లారు. వచ్చిన ప్రతి విజ్ఞాపనకూ ప్రభుత్వం మంజూరు చేసింది.

అసలు నెల్లూరుకు వచ్చేముందే తన కార్యదర్శులు శ్రీ మోహన్ కందా, శ్రీ చంద్రశేఖర్ తదితరులను పంపి; అనవసర్యటనలో ప్రధానంగా ఏయే కోర్కెలు వస్తాయో అంచనా వేయించి; ప్రజా ప్రతినిధులతో చర్చలు జరిపించి; వాటిపై ప్రభుత్వ అధికారులతో విశ్లేషణ జరిపించి; కోర్కెల సాధ్యాసాధ్యాలను పరిశీలించి; నిర్దుష్టమైన ప్రతిపాదనలతో, ఆచరణాత్మక పథకాలతో నెల్లూరుకు వచ్చారాయన.

అందరు ముఖ్యమంత్రులలాగా అక్కడ క్కడ కొబ్బరికాయలు కొట్టి, శంకుస్థాపనలు చేసి వెళ్ళిపోవడం కాకుండా, ప్రజల కోర్కెలు ఏమిటో తెలుసుకొని, తక్షణ పరిష్కారాలు సూచించి వెళ్లారు. ప్రతి విషయంపై ప్రాథమిక పరిశీలన ముందుగా జరగడం వల్ల, అడిగిందే తడవుగా ఆచరణకు వీలయ్యే వరకు కోరికలన్నీ తీర్చి వెళ్ళగలిగారు.

> **అడగవద్దంటూనే అడిగినవన్నీ తీర్చివెళ్ళాడు**

ఈ పరంపరలో ప్రప్రథమమైనది మెడికల్ కాలేజి. జనార్దనరెడ్డి ముఖ్యమంత్రి కాగానే జిల్లా ప్రజల ప్రధాన కోరిక ఇది. విద్యావేత్తలు, ఎమ్మెల్యేలు, మండలాధ్యక్షులు, జెడ్ పి చైర్మన్ వంటి ప్రతినిధులు ముఖ్యమంత్రికి సమర్పించిన వందలాది వినతిపత్రాలలో మొట్టమొదటి వాక్యం మెడికల్ కాలేజీ!

వ్యవసాయశాఖ మంత్రిగా గత ఆగస్టులో అమెరికా పర్యటనకు వెళ్ళినప్పుడే జనార్దనరెడ్డిగారు ఈ గగన కుసుమాన్ని నేలపైకి తీసుకురాను కృషి ప్రారంభించారు. అక్కడున్న అమెరికా ఆంధ్రులు దీనికి కదలింపచ్చారు. కర్నూలువాసి, నెల్లూరు ఉద్యమకారులు ప్రయత్నానికి స్పందించి, మనం ఊహించని మొత్తం విరాళంగా ఇవ్వడానికి ముందుకువచ్చారు. అయితే అనాడే రాష్ట్రంలో రాజకీయాంశాలు ఆసూయాద్వేషాలు పరిణామంగా, ఈ ఆలోచన నెలల నుండి అటకెక్కింది. మూలపడి పోయింది. ఇప్పుడు ముఖ్యమంత్రిగా పేనా తన చేతిలోనే వుండి కాబట్టి నిర్ణయానికి పెద్ద సమయం పట్టలేదు. నెల్లూరు వి.ఆర్.సి. గ్రౌండులో జరిగిన బహిరంగ సభలో ప్రకటించి ఈ విషయాన్ని సూచించారాయన.

ఈ సభలో జనార్దనరెడ్డిగారు ఇంకా పలు పథకాలను ప్రకటించారు. నెల్లూరు కోర్టు మరమ్మతులకు కోటిరూపాయలనిధులు, ముత్తుకూరులో ఫిషరీస్ కాలేజి ఏర్పాటుకు ఉత్తర్వులు, పులికాట్ సరస్సు అభివృద్ధికి ప్రత్యేక అథారిటీ, నెల్లూరు చెరువు నుండి పెన్నలోకి ఉప్పునీరు ఫ్లడ్ డైవర్షన్ ఛానల్ నిర్మాణానికి 40 లక్షల రూపాయలు, పెన్నా డెల్టా ఆధునీకరణకు ప్రపంచ బ్యాంకు ద్వారా 180 కోట్ల నిధుల ఏర్పాటు, జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులకు ఆధునిక వసతుల కల్పన... ముఖ్యమంత్రి వాగ్దానం చేసిన వాటిలో ముఖ్యమైనవి.

తర్వాత జరిగిన వివిధ సభలలో ఆయన ఇంకా వరాలు ప్రకటించారు. పొదలకూరు సభలో సూళ్ళూరుపేట ఉదయగిరిలలో ఆర్.టి.సి. డిపోల నిర్మాణానికి హామీ ఇచ్చారు. ఏదునూతల పూరు సభలో తెలుగుగంగ పథకాన్ని ఆ ప్రాంతానికి వర్తింప చేయడానికి అవసరమైన నిధులలో మూడువందల కోట్లు, ఆ ఇదీలో నెల్లూరు రెండు కోట్లు ఇవ్వనున్నట్లు ప్రకటించారు. ప్రథమ పాఠశాల భవనం, ఫిల్టర్ వాటర్ స్కీం, రోడ్లు, ఒక డిగ్రీ కాలేజి, పాఠశాలలు రాజాగారు సభలో స్వర్ణముఖి వంతెనకు కోటి 80 లక్షలు, మెట్టు వరకు రోడ్డు, స్వర్ణముఖి నదిపై ఫ్లడ్ బ్యాంక్, గ్రామంలో అర్టీసి బస్టాండ్, 80 పడకల ఆస్పత్రి మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు.

కృష్ణపట్నం రేవు, థర్మల్ స్టేషన్ల ప్రస్తావన వెంకటగిరి బహిరంగ సమావేశంలో వచ్చింది. విద్యుత్ బోర్డు చైర్మన్ శ్రీ ఏ.వి. రెడ్డి కూడా అక్కడే వుండినారు. ఒరిస్సా గనులనుండి వచ్చే బొగ్గుతో, రాష్ట్ర విద్యుత్ బోర్డు తలపెడుతున్న వెయ్యి మెగావాట్ల విద్యుత్ కేంద్రం విశాఖ, కృష్ణపట్నంలలో ఒకచోట పెట్టవలసివుందని, ఇది ఎక్కడ నెలకొల్పినా విద్యుత్ కాస్టు ఒకటే అయినా ఒక ప్రాంతానికి ప్రత్యేకత ఏమీవుండదు కాబట్టి కృష్ణపట్నంలో పెట్టదలచినట్లు హామీ ఇచ్చారు. సాధ్యమైతే, నెల్లూరుకే ప్రాధాన్యత అన్నది దీనిని మాత్రం తన మాటల్లో వ్యక్తపరిచారు. నెల్లూరు జిల్లా సాగునీటి ప్రాజెక్టుల కోసం తెలుగుగంగ మొత్తంలో పెద్దవాటా, కేంద్ర ప్రభుత్వం నుండి 150 కోట్ల పథకం మంజూరు చేయించిన విషయం ప్రస్తావించి, ఇప్పుడు ఇక్కడ కృషి ప్రారంభిస్తామన్నారు.

ఈ సమావేశంలోనే జిల్లాలోని గ్రామీణ రోడ్లకు 80 లక్షలు మంజూరు చేశారు. 6 మండలాలలో పాఠశాలలకు 50 లక్షలు; పట్టణ ప్రాంతాల, ఉదయగిరి, ఆత్మకూరులలో 80 పడకల ఆస్పత్రులు, పాలిటెక్నిక్‌ల పెంపకానికి 50 లక్షలు... ముఖ్యమంత్రి ప్రకటించిన కొన్ని వరాలు.

తన స్వంత నియోజకవర్గం ప్రజలను జనార్దనరెడ్డిగారు ప్రత్యేకంగా చూశారు. వెంకటగిరిలో 8 కోట్ల అంచనాతో నీటిపారుదల సౌకర్యం మాస్టర్ ప్లాన్, అంపలేరు ప్రాజెక్టు నిర్మాణానికి 25 లక్షలు, గొడ్డేరు అనకట్టకు 20 లక్షలు; వెంకటగిరి కాలేజీలో కంప్యూటర్ సైన్స్ ప్రారంభం, డిగ్రీ కాలేజి కోర్సులు; ఆ కాలేజీకి నూతన భవనాలు; వెంకటగిరి-డక్కిలి రోడ్డులో బ్రిడ్జి కట్టడానికి 6 లక్షలు ప్రకటించారాయన.

మీ ముఖ్యమంత్రి మనపై కురిపించిన వరాల వానకు నిదర్శనం! ★

వేలాది మంది ప్రజలు హాజరైన నెల్లూరుకు పది కిలోమీటర్ల దూరంలో వున్న మా గ్రామం నాగరికతకు దూరం వెయ్యాగుజాలదూరంలో వుండిపోతున్నది. ఒక్కటైనా సౌకర్యం అంటే మంజూరు చేయడం లేదు. ఒక్క బస్సు నడిపేవిధంగా అధికారులను విన్నవించుకుంటే వర్షం వచ్చినప్పుడు రోడ్లు బురదమయమవుతున్నాయని, ఇప్పటికైనా ఆర్.టి.సి. అధికారులు మా మీద కరుణించి బస్సు నడిపించాలని కోరుతున్నాను.

—గుండుబోయిన రామకృష్ణప్రసాద్
గంగవరం

పి.సి.సి. న్యూసెన్సు

(మొదటిపేజీ తరువాయి)

పోలీసు సెక్యూరిటీ ద్వారా గాంధీభవన్‌కు కబురు కూడా పంపారు. అయితే ముఖ్యమంత్రి గాంధీభవన్‌కు చేరుకునే సరికి సరిగ్గా మూడు నిముషాలు అంత్యమైంది. ఈ లోగానే ఓపిక పట్టకుండా పిసిసి అధ్యక్షుడు వెళ్ళిపోవటం జరిగిందని ప్రసంగానికి ఉద్యుక్తుడయ్యారు. గాంధీభవన్‌లో అడుగుపెట్టిన ముఖ్యమంత్రి జరిగిన సంగతి తెలుసుకొని బాధపడ్డారు. అయినా హుందాగా పిసిసి అధ్యక్షుని పిలుపు మేరకు ఆయన కార్యాలయానికి వెళ్ళి కాసేపు కూర్చొనివచ్చారు. ముఖ్యమంత్రికి జరిగిన అవమానానికి ఎక్కడే వున్న మంత్రులు, కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేసినా ముఖ్యమంత్రి వారించారు. ఈ విషయంపై విలేకరులు విపులంగా కోరినప్పటికీ 'మూడు నిమిషాలు ఆలస్యంగా వెళ్ళడం నాదే తప్పు' అని అన్నారు. అని హుందాగా రాజకీయ అయితే గతంలో ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి అంటగడ్డి పైగా అంత్యంగా వచ్చినా పలాకారివ్వకుండా చేయకుండా వేచివున్న అదంతా పలువురు కాంగ్రెస్ నాయకులు గుర్తుచేసుకున్నారు. హనుమంతరావు తీరు వెనుక దుర్యోధనులు ఉన్నారని ఆ విమర్శలు వచ్చాయి. కొందరు హనుమంతరావు తీరుపైన ఒక దశలో అధిష్ఠానం కూడా ఆగ్రహం వ్యక్తం చేశారని సమాచారం. స్వాతంత్ర్య సమరయోధుడు శ్రీ తిరుమలరావు పోర్చుగీసు కాలంలో పలకా విన్నపాల చేశారని, ముఖ్యమంత్రితో తన వెలుపల ఆగ్రహం లేదని హనుమంతరావు వ్యతిరేకులకు సంజాయిషీ చెప్పారు.

పిసిసి అధ్యక్షుడైన తర్వాత శ్రీ హనుమంతరావులో అహం పెరిగిపోయింది. ఆయన నన్ను ముఖ్యమంత్రి తీర్మానంపై పడింది. అధ్యక్షుడిగా ఆయనలో చనువు లేకుండా, అవకాశం కోసం ఎదురుచూడడం వల్లనే ఆయనలో ఈ తొందరపాటు అని పరిశీలకుల అభిప్రాయం. కష్టాల వున్న ప్రభుత్వానికి పార్టీ ద్వారా సహాయం అందించవలసిన, న్యూసెన్స్ సృష్టించడానికి ప్రయత్నిస్తున్నారు శ్రీ హనుమంతరావు. ముఖ్యమంత్రి తనను లెక్కచేయకపోవడం, సీఎల్పీ సమావేశాలకు పిలవకపోవటం ఆయన దిగమింగుకోలేకపోతున్నారు. అయితే హనుమంతరావు సంగతి తెలిసిన కాంగ్రెస్ వారెవరూ ఆయన చర్యల్ని ఆట్టే న్యూసెన్స్ క్రింద పరిగణించి తీసుకోవడం లేదు. సీరియస్‌గా తీసుకోవటం లేదు. ★

ఎన్నికలు

(మొదటిపేజీ తరువాయి)

కాలం కొనసాగిస్తే, కాంగ్రెస్ రాజకీయ ప్రయోజనాలు దెబ్బతింటాయన్న అభిప్రాయం పార్టీ నాయకులలో పెరిగి పోతున్నందువల్ల, పార్లమెంట్ ఎన్నికలకు రాజీవ్‌గాంధీ సిద్ధపడుతున్నారని. దానికనుగుణంగా వివిధ రాష్ట్రాలలో పార్టీ విజయావకాశాలపై అంచనా వేయడం కోసం నివేదికలు పంపాల్సిందిగా తెలిపింది.

రాష్ట్రంలో ఎన్నికలకు ఇది సమయం కాదని, పార్టీపరంగా జరిగిన తప్పులు సరిదిద్దీ, ప్రజలలో మంచి అభిమానం సంపాదించుకోవడానికి కొంతకాలం పడుతుందని ముఖ్యమంత్రి కేంద్ర నాయకులకు నివేదించినట్లు తెలుస్తున్నది. ★

14-44 (రాశి)
13969 (ఎమర్జెన్సీ)
వరి విత్తనములు మా వద్ద వున్నవి. కావలసినవారు
దువ్వూరు చంద్రశేఖర రెడ్డి
కొత్తూరు - కోవూరు.
కోవూరు-పోష్ట్ : 273.

స్థలము అమ్మబడును

రాజీవ్ నగర్‌ వద్ద 10 ఎకరముల బిల్డింగు లేక ప్లాటుకు ఉపయోగపడు స్థలము అమ్మబడును. కావలసినవారు ఈ క్రింది ఫోన్ నెంబర్లతో సంప్రదించవలెను..

Phones : 24579, 25905
నెల్లూరు.

నెల్లూరు 1వ అడిషనల్ కోర్టులో

O. S. 368/89

దొడ్ల బ్రాంచి సిండికేట్ బ్యాంక్ లిమిటెడ్ నెల్లూరు బ్రాంచి మేనేజర్ ద్వారా సౌత్ మేనేజరు -వాది

Vs.

ఎంకుల వెంకట్రావు & వెరైరులు -ప్రతివాది

IInd Defandant
S. Muzammil
S/o S. Mohideen Sehab
Shop no. 12
Chenchurama naidu
Builcings
Subedar pet, Nellore
- రాజానోటీసు -

పై నెంబరు దావాలో మీరు దావా రోజున ది. 4-2-91 తేదీ వాయిదా వేసినందున కాన ఆ రోజు ఉదయం 10-30 గంటలకు పై కోర్టుకో హాజరు కావలసినదిగాను, హాజరుకాని ఎడల మీపై ఏకపక్షముగా దావా తీర్పు నిర్ణయించబడును.

-పర్వతపల్లి సుబ్బారావు,
వాది తరఫు అడ్వొకేటు

గోపాలరెడ్డి

(2వ పేజీ తరువాయి)

పులకాంకితులైనారు. ఈ సందర్భంలో సర్కారు స్కూళ్ళు ఏర్పరచి బందర జాతీయ కళాశాలలో చదివిన కళాప్రపూర్ణ మదుపూరు కోదండరామరెడ్డి, వై.బి. రెడ్డి గారలను సత్కరించాలని కాంగ్రెస్ వారు నిర్ణయించడాన్ని ప్రశంసించి శ్రీ గోపాలరెడ్డి — "స్కూలు ఏర్పాటు చేయడం కంటే నాకంటే ముందు చేరినవారు కోదండరామరెడ్డి; అందువల్ల నాకు ఆయన అన్న అవుతారు. నాకంటే వెనుక చేరినవారు వై.బి. రెడ్డి; అందువల్ల ఆయన నాకు తమ్ముడు" అని చమత్కరించారు. వయస్సురీత్యా చూస్తే మగ్గురు మిత్రులలో పెద్ద వై.బి. రెడ్డి తర్వాతివారు మదుపూరు, చిన్నవారు గోపాలరెడ్డిగారు.

స్వాతంత్ర్య పోరాటాలు, స్వాతంత్ర్యానంతరం దేశంలో జరిగిన అభివృద్ధిని ఆయన సమీక్షిస్తూ సమస్యలు అభివృద్ధికి సంకేతం; నిరసనలతో నిరుత్సాహపరచవద్దు. సమస్యల పరిష్కారంలో సహకరించడం ప్రతి ఒక్కరి ధర్మం అని గోపాలరెడ్డిగారు ప్రబోధించారు. తనచిన్నతనంలో జిల్లాలో నాలుగే నాలుగు హైస్కూళ్లుండేవని, నెల్లూరులో రెండు, గూడూరు కావలిలలో ఒక్కొక్కటి వుండేదని, ఈనాడు రాయలసీమ కుప్పడి హైస్కూళ్ళు, కాలేజీలు వున్నాయని అన్నారు. స్వాతంత్ర్య సమరంలో గుంటూరు పశ్చిమగోదావరిలలో కాకపోయినా, నెల్లూరుజిల్లాకూడా సమూచిత పాత్రనే వహించిందన్నారు. తర్వాత గోపాలరెడ్డిగారు తనజీవిత ప్రాధాన్యాన్ని వివరించారు. "నేను ఉప్పు సత్యాగ్రహం చేసినరోజునుకూడా, శిక్ష పడిన మేరకు నన్ను వదిలేవారు. నా ఇంటిని సైతం వెనుక వరకు జప్తు చేశారు; 1937లో మంత్రిఅయిన రోజునుకూడా 1939లో మంత్రి పదవికి రాజీనామా చేసిన రోజును స్మరించకుండా అతి నిరాడంబరంగా మద్రాసులో జరుపుకున్నాను. ఆటూ గోపాలరెడ్డిగారు తన స్మృతులను వివరించారు. 1991 సంవత్సరం నెల్లూరు జిల్లాకు సంబంధించి ముఖ్యమైన ఘట్టంగా వున్న దని; నెల్లూరీయుడైన జనార్దనరెడ్డి ముఖ్యమంత్రి అయ్యారని, పెద్దలైన గారు వి.జె.పి. అధ్యక్షులయ్యారని, జనతాదళ్ (ఎస్) రాష్ట్ర నాయకుడు నెల్లూరీయుడైన పర్వతరెడ్డి బాబుల్‌రెడ్డి అని — ఈ విధంగా నెల్లూరుజిల్లా ప్రాధాన్యత పొందిందని సంతోషం వ్యక్తం చేశారు.

జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఆనం సంజీవరెడ్డి గోపాలరెడ్డి, కోదండరామరెడ్డి, వై.బి. రెడ్డిగారలను మూడు వేర్వేరు రంగులు శాలువలతో సన్మానించారు; తన రాజకీయ జీవితానికి పునాది అయిన 1921 జనవరి 28 తేదీని పురస్కరించుకొని కోదండరామరెడ్డి, వై.బి. రెడ్డిగారల శతజయంతి, కాంగ్రెస్ శతజయంతి శ్రీ ఆనం సంజీవరెడ్డి వజ్రోత్సవ సందర్భంగా కార్యక్రమంలో చేర్చినారు.

సభాప్రారంభంలో శ్రీ సంజీవరెడ్డి స్వాగతంపలుకుతూ, గోపాలరెడ్డిగారివంటి అకుంఠిత దేశభక్తుని నుండి స్వాతంత్ర్య పోరాటపురోగమం సేవాభ్యాగాలను విని నేటి యువత స్ఫూర్తిపొందాలనే వుద్దేశ్యంతో ఈ సన్మానసభ ఏర్పాటుచేశామని వెల్లడించారు. ఆనాటి కాంగ్రెస్ పిద్దలు, యువకులు దేశభక్తి పూరితులై సేవాతత్పరతతో పనిచేస్తూ వర్ధిల్లారన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో నిరుపమాన త్యాగాలు ప్రదర్శించారని; నేటియువకుల రాజకీయాలలోకి అడుగుపెట్టగానే పదవులవేట ప్రారంభిస్తున్నారని, పదవులపై వున్న వ్యామోహం స్వాతంత్ర్య సమరవీరులకు వుండేది కాదని, మంత్రులైతే పోటీగా చెట్టుకొక్కరు పూలమాలలువేయడం దండుకోవడం నేటి యువకులకు మరో కార్యక్రమమైందని ఆవేదన వ్యక్తంచేశారు.

మదుపూరు, మేజర్ జె.కె. రెడ్డి, సుబ్బారెడ్డి ప్రభృతులుకూడా వుపన్యసించారు. సంజీవరెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులైన మరు కార్యక్రమాలలో కనిపిస్తున్నది; ఐకమత్యంతోకూడిన కాంగ్రెస్ తత్త్వం ప్రస్ఫుటమవుతున్నది జి.కాం. 30 తేదీ స్వతంత్ర పార్కులో గాంధీజీ వర్ధంతిని జరిపింది. ★

జనవాణి

(8 పేజీ తరువాయి)

మానాన మేము నడచిపోరాం వెయారు. —ఎస్. కె. అచార్యులు

గంగవరం టౌన్ బస్

వేదాయపాళెం నుండి గంగవరానికి ఒక టౌన్ బస్సు కొంతకాలం నడిపారు. అ తర్వాత వున్నట్లుండి నిలిపి

కొత్తచిత్రాలకు మారు పేర్లు పెట్టి తిప్పికొడుతున్నారు ప్రేక్షకులు!

''ప్రేమకైదీ'' ''ఆత్రేయ'' చిత్రాలు తప్ప సంక్రాంతి ప్రారంభంలో విడుదలైన కొత్త చిత్రాలన్నీ దారుణ దెబ్బతిన్నాయని మద్రాసు నుంచి వార్తలు అందాయి. ''పూజకర్హమీ దొరలు'' ''పూజకర్హమీ పోకిరీలేరా'' చిత్రాలకు బదులు - పరిష్కారం''గా ప్రేక్షకులు మార్చి వ్యవహరిస్తున్నారట. ''అమ్మ'' చిత్రాన్ని కొన్ని సెంటర్లలో 'పో మ్మా' అంటున్నారట. 'మంచి మనసు' చిత్రాన్ని 'మంకిమనసు' అంటున్నారట. 'పరమశివుడు' చిత్రాన్ని తుని జనం 'శివ' అంటున్నారట. మిగతా సీ కబుర్లు వచ్చినవి చిత్రాలు రహస్యం పేర్లు పెట్టటంలో పడ్డాక! 'లారీ డ్రైవర్' హిట్ చిత్రమని ఇది ఏ విశేషంలోనూ 'ప్రేమ ఖైదీ'కంటే తీసిపోలేదు.

ఎన్నోకోట్ల రూపాయలు ముంచివంతో తయారైన కొన్ని చిత్రాలు ఇలా తుస్సుమనడంతో తెలుగు రంగచిత్రరంగంలో కాకపుట్టించాయి. అయితే ఇవన్నీ ప్రేక్షకులు ఎంచుకున్న చిత్రాలు కావు. ప్రేక్షకులు ఎంచుకున్న చిత్రాలు ఎప్పుడూ ఆడుతూనే ఉన్నాయి. ఈ సంక్రాంతికి విడుదలైన చిత్రాలలో ''ఆత్రేయ'' చిత్రం ప్రేక్షకులు ఎంచుకున్న చిత్రం. ఈ చిత్రం ఇప్పటికీ ఆడుతూనే ఉంది. ''ప్రేమకైదీ'' చిత్రం ప్రేక్షకులు ఎంచుకోలేదు. ఈ చిత్రం ఇప్పటికీ ఆడుతూనే ఉంది. ఈ చిత్రం ఇప్పటికీ ఆడుతూనే ఉంది. ఈ చిత్రం ఇప్పటికీ ఆడుతూనే ఉంది.

ప్రేక్షకులు ఎంచుకున్న చిత్రాలు ఆడుతూనే ఉన్నాయి. ఈ

శివారెడ్డి పద్యాలు

డాక్టర్ గోపాలరెడ్డి సన్మానం

పాటలేని మేటి వ్యాకంట్రక్టయాడుల్లో
గోపాల్‌రెడ్డి, వారి గౌరవార్థం
సత్కరించె జిల్లా కాంగ్రెసు ప్రెసిడెంటు
సంజీవరెడ్డి పట్టుకాన్వగప్పి.

ఇది నవోదయమ్ము, ఇది సుప్రభాతమ్ము,
పర్వదినము నెల్లూరు పట్టణమున.
అతిథియా క్రిగారు అయ్య గోపాలరెడ్డి!
కోట్లధనము యిచ్చె క్రొత్తమలుపు!

కవిత వాకు క్రొత్తగారు గోపాల్‌రెడ్డి
నీ వచిత్రగాధ, నీ చరిత్ర,
అతిదాకవచ్చి అన్ని చూపేపోర్చ
అరటిపిఎస్సులో ఆరాణాదా!

నాడు నేడు తాము మాకు చేసిన మేలు
అన్నిరంగముల్లో ఆదిమంది
విలువగట్టగారు, పిలుంచె ఒకసారి
వచ్చి కలుసుకుంట వందనాలు.

ఆనం సంజీవరెడ్డి

జిల్లాకాంగిరేసు మళ్ళీ చిగురించింది
నీవు తలమోపినావో లేదా
యింతలోనె జిల్లాకిది గొప్పభాగ్యమ్ము
న జీవరెడ్డి వగ్గునగ్గమయిది

అదివాళ్లో మునువు. ఆ పాతరోజుల్లో
మాదుపేరు అనమోను అంచె
కాంగిరేసుకు, ఏపి కదితేంపోయ్యాడు
యింతలోనె, లేజి కొంతమార్పు

నేనునీవు కలసి నెల్లూరుపల్లెల్లో
టూరుజేస్తాం, నేను కాలుబెరత
మంచిదినమువాని, వర్సాస నెల్లూరు
కవివి లేపొమాపొ కలుసుకుంట.

తెలుగుదేశం

తిరిపోయ్యి జాకి తెలుగుదేశం బొయ్యి
ఎంతోకాలమైంది, యింతవరకు
వుంది గంటులేస్తు, పూరూర రామన్న
లులనేస్తు ఏమి బావుకొనా!

పోయినదానికొరకు ప్రొద్దపమానమ్ము
ప్రాకులాడురావు ప్రతిదితెలిసి
కాటికెళ్ళినోడు, కదలేంపోయినోడు
రానెరాడు తిరిగి రామరావు!

మర్రిచెన్న ఎంతోమంచోడు, నీకంచె
నూరురెట్లు, చేయి జారిపోయిన
పదవికొరకు తాను పడుగులెత్తగలోడు
ప్రాకులాడలోడు పదవుకొరకు.

పినాకినీతీరం

(2వ పేజీ తరువాయి)

గారితోటి వుండిపోవుటకు నిర్ణయించుకున్నానని డాక్టర్ బాలచెన్నయ్యగారన్నారు.

గతంలో బాలచెన్నయ్య అవకాశవాదిగా తెలుగుదేశంలో చేరాడని నిందించలేను. ఆయన అప్పుడు అస్వతంత్రుడు; తనను ఎవరు సమితి అధ్యక్షుడ్ని చేశారో, ఆ ప్రపచేర్మన్‌ను గావించారో వారిని అనుసరించి వుండక తప్పనిపరిస్థితి ఆతనిది. ఇప్పుడాయన అనుభవజ్ఞేకి అందువల్ల ముమ్ముందు ఆయన పదవీ పదవీ స్వతంత్రుడుగా, వ్యక్తిత్వంగలవాడుగా, తను తానుగా వుండగలగాలి; నిలకడగా ఒకే బాటన నడవగలగాలి; పూర్వపు వున్నతిని పొందగలగాలి. రాజకీయాలలో ఆవిధంగా వుండగలిగే యువకులకు మంచి భవిష్యత్తు వుండితీరుతుంది!

ఎవరినీ ఉద్దేశించలేదు!

దండకాలనుగూర్చిన వదంతుల విషయంలో గతవారం ఈ శీర్షిక క్రింద వ్రాసిన వ్యాఖ్యపై ఒక యువకుడు అటువంటి కార్యకలాపాలతో తనకెలాంటి సంబంధం లేదంటూ సుదీర్ఘంగానే వివరణయిచ్చారు. ఆతను పొరపాటుపడినట్లున్నారు; నేను ఏ వ్యక్తినీ దృష్టిలో పెట్టుకొని వ్రాయలేదు; ఆ అపవాదును ఎవరికీ ఆపాదించదమూ నా వుద్దేశ్యంకాదు. ముఖ్యమంత్రి గారి పేరు చెప్పి ఏర్పాట్లకని కొందరు వ్యక్తులు విరాళాలు విరివిగా వసూలు చేశారనే వదంతులు దట్టంగా వ్యాపించాయి; ఆ యదార్థాన్ని నావద్దకు వచ్చిన యువకుడుకూడా అంగీకరించాడు. ఆ వదంతుల ఆధారంగా చేసిన వ్యాఖ్య అది: జనార్దనరెడ్డి అభిమానులమనుకునేవారి వల్ల ఆయనకు ఎటువంటి న్యూనత కలగకూడదనేది నా వుద్దేశ్యం; ఆయన అభిమానులుగా వుండేవాడు అటువంటి వదంతులకుకూడా అస్కారమివ్వకూడదని నా అభిప్రాయం.

యూత్ కాంగ్రెసీ యువకులలో పనిచేస్తూ, వారిని కాంగ్రెస్ వైపు సమీకరించడంకంటే, గ్రూపులు కట్టడం, గుంజుకోవడం, ఒకరిమీద ఒకరు దాడిలు చెప్పుకోవడం జరుగుతున్నది వారివెనుక పెద్దలుకూడా వుంటున్నారనుకోండి! కాని ఎవరికైనా రాజకీయాలే వృత్తి వుపాధి కాకూడదు, వ్యాపకం కాకూడదు, జీవనం కాకూడదు. స్వతంత్రమైన జీవనవసతి కలిగి, ప్రజాసేవకు రాజకీయాలను చేపట్టగలగాలి. మన యువత ఆరోగ్యకరమైన ఆ మార్గాన్ని అనుసరించడంలేదు. దేశ దౌర్భాగ్యం, కాంగ్రెస్ దురదృష్టం అదే!

వైధవ్యపు చావు

శాపమా? పాపమా?

ఎందువల్లనో ప్రతిభారతనారీమణి తెను రావును కోరుకుంటుంది; భర్త కండ్లముందు పసుపు కుంకుమతో తాను పోవాలనుకుంటుంది; అందుకోసం నోములు వ్రతాలు ఆచరిస్తుంది; కలలు కంటుంది. ఏం వైధవ్యపు చావు శాపమా? పాపమా? సుమంగళిగా మరణిస్తే సూటిగా స్వర్గానికిపోతారా? విధవగా చస్తే నేరుగా నరకానికి వెడుతుంటారా? ఈ మూఢనమ్మకం మన స్త్రీలోకాన్ని ఇంకా వదలలేదు; అది వారి నరనరాన వ్యాపించిపోయింది, రక్తంలో కలసిపోయింది.

ఇటువంటి అభిప్రాయం ఎందుకిల్లా మహిళలలో నాటుకొనిపోయింది? తనకంటే ముందు తన భర్త గతిస్తే తనను ఆదరించేవారుండరు, అనునయించే వారుండరు. అండగా నిలిచేవారుండరు, స్వతంత్రత వుండదు... బిడ్డలున్నా, ఆదరంగా చూసే పిల్లలున్నా తాను అస్వతంత్రురాలుగా, ఒకరి దయ దాక్షిణ్యాలమీద ఆధారపడిన దానిగా, పరాధీనగా భావిస్తుంది. ఇటుంబంలో తన పూర్వపు ప్రతిపత్తిని కోల్పోయి కాని, భర్తృవిహీనగా తనటి అన్నిపోల్చుకొని తాను ఒక అనాధనని భావిస్తుంది. అందువల్లనే ముత్తయిదువ మరణాన్ని స్త్రీ కోరుకుంటుందేమో ననిపిస్తుంది. అదే మూఢాభిప్రాయంగా నాటుకొనిపోయింది. ఆర్థికంగా స్త్రీ స్వతంత్రురాలైనపుడు, పురుషునితోబాటు తానూ అక్షరాస్యురాలైనపుడు ముత్తయిదువుగా పోవాలనే మూఢాభిప్రాయం స్త్రీల మానసం నుండి క్రమంగా వైదొలగిపోతుంది. వైధవ్యపుచావు పాపంకాదు, సుమంగళిగా మరణం పుణ్యమూకాదు; ఆర్థిక అనాధత్వమే స్త్రీలపాలిట శాపం!

డాక్టర్ జె. జనార్దన గోపాలరెడ్డిగారు 'శశాంకరేఖలు' అనే పుస్తకంలో ముప్పై మూడు రేఖాచిత్రాలు వ్రాశారు. 'వృద్ధ దంపతులు' అనే రేఖాచిత్రంలో ఆయన మూడు భిన్నసాదృశ్యాలను వివరించారు. వృద్ధాప్యంలో తనపత్ని అంధురాలుకాగా అనుపమానమైన తన సపర్యల ద్వారా ఆమెకు ఆలోటు రానివ్వని భర్త వుదంతం ఒకటి; భర్తసుఖమా, నా స్వార్థమా అని తనకుతానే ప్రశ్నించుకుని భర్తసుఖమే కర్తవ్యంగా భావించినసాధ్వి వృత్తాంతం మరొకటి; వృద్ధాప్యంలో అర్ధాంగి లేని లోటును అనుక్షణం అనుభవిస్తూ కంటనీరు పెట్టిన భర్త సంఘటన మరొకటి. ఇవి కథలుగాదు, కల్పితాలూకాదు గోపాలరెడ్డిగారు ప్రత్యక్షంగా చూచినవే. వ్యక్తుల పేర్లు లేకుండా సంఘటనలను మాత్రం చిత్రిదారాయన. మానవతను మేల్కొలిపే సంఘటనలివి. ఇందులో భర్తసుఖం ముఖ్యమా, సుమంగళిగా తన మరణం ప్రధానమా అనే భావసంఘర్షణకు సంబంధించిన వృత్తాంతాన్ని గూర్చిన గోపాలరెడ్డిగారి చిత్రణ చదవండి—

"అందరు ఆడవాళ్ళ భర్తలముందే సుమంగళులుగా చనిపోవాలని కోరుకుంటారు. వైధవ్యము రాకూడదని వాంఛిస్తారు. ఆమెకు అట్టి భావనలేదు. ఆమె ముందుపోతే ఆమె భర్త గతేమి? ఆయనను ఎవరుచూస్తారు? అనేది "ఏమి వైధవ్యము వస్తే, పెండ్లి పేరంటాళ్లకు పోలేము, అంతే గదా!" అనేది 'ఆయన జీవించినంత కాలము సుఖముగా జీవించాలి. ఎట్టి ఇబ్బందులు వుండకూడదు ఆయన సేవలుచేస్తూ లోటేమీలేకుండ చెయ్యడము నా ధర్మము, కర్తవ్యము" అనేది నిబ్బరంగా.

"ఆయన సుఖమా, నా స్వార్థమా అని ప్రశ్నించుకొనే ఆ నిర్ణయానికి వచ్చింది. అల్లనే సేవలుచేసి సంతసించేది అన్యోన్య అనురాగాలతో దంపతులు జీవించారు, తృప్తితోమెలిగారు."

గోపాలరెడ్డిగారు వ్రాసిన ఈ యదార్థ రేఖాచిత్రం మహిళాలోకాన్ని జాగృతం చేయగలగాలి!

నెల్లూరులో ఒక వయసుమీరిన స్త్రీ రాష్ట్రపతులతో ఆస్పత్రిలోవున్న తన భర్తను వదలి ముత్తయిదువుగా ఆయన కంటే ముందు పోవాలని రైలుక్రిందపడి ఆత్మహత్య చేసుకున్నదట; ఆ సమయంలోనే ఆస్పత్రిలోని ఆమెభర్త తనువు చాలించాడట ఇద్దరి అంత్యక్రియలు ఒకేసారి జరిగాయట ఒకరు పుణ్యలోకానికి, మరొకరు నరకలోకానికి పోయిందిలేదు; ఇద్దరుపోయింది మరుభూమికే! పత్రికలో వచ్చిన ఆవార్తే ఈ వ్యాఖ్యకు ప్రేరణ!



రాష్ట్రస్థాయి వెటరన్ క్రీడాపోటీలలో బహుమతిగెల్చుకున్న డాక్టర్ శ్రీధరరావును నెల్లూరులో సన్మానిస్తున్న దృశ్యం. వేదికపైన- ఎమ్మెల్యే జె కె రెడ్డి, గ్రోసు గోపాలయ్య, తెలుగుగంగ స్పెషల్ కలెక్టర్ సుందరకుమార్

అపోలో ఆస్పత్రి

(4వ పేజీ తరువాయి)

రూ 40లు డీలక్స్ సూట్ రు 265లట్ట. టెలిఫోను, టెలివిజన్ వంటి సౌకర్యాలతో ఆస్పత్రి రూములు హోటల్ గదులమాదిరి వున్నాయి రోజు వంద మందిని చేసులూ చికిత్స చేస్తారు. ఆస్పత్రి 24 గంటలూ పనిచేస్తుంది బొంబాయిలోని ఇతర ప్రాంతాలనుంచి అత్యవసరంగా రోగులను తీసుకరాదలిస్తే అంబులెన్స్ వుంది చికిత్సకు సంబంధించిన వైద్య సమాచారాన్ని కంప్యూటర్లలో భద్రపరుస్తారు.

నెల్లూరులో వందపడకలపైన వేటు ఆస్పత్రులు లేపోలేదు కాని, ఇట్లా సర్వసౌకర్యవంతమైన. సంపూర్ణం అని చెప్పదగిన స్థాయిలోని ఆస్పత్రి మరొకటిలేదు వేలు ఖర్చుపెట్టనిదే మద్రాసు ప్రైవేటు ఆస్పత్రిలో దొరకని వైద్యం, ఇక్కడ వందల ఖర్చుతో లభిస్తుంది వ్యాపారాన్ని ఉద్దేశించి పెట్టిన ఆస్పత్రి అయినా నెల్లూరీయులు తమకొక ఉపకారంగా భావించవలసిన సంస్థ.

నెల్లూరు వంటి చిన్ననగరంలో ఇంతటి ఆధునిక ఆస్పత్రిని నెలకొల్పిన డాక్టర్ వి. గోపాలరెడ్డికి; నెల్లూరుమీద అభిమానంతో ఇంతపెద్ద ఆస్పత్రి స్థాపనకు పరోక్షంగా కారణభూతులైన నిప్పో అధినేత శ్రీ ఓబులరెడ్డిగారిని అభినందిస్తున్నాము. —మా ప్రత్యేకవిలేఖరి

సింహపురి

(4వ పేజీ తరువాయి)

ఐదుగురు ఆయాలకు 20 నెలల జీతాలు నామం

జిల్లాలోని బాల్వాడిలలో పనిచేస్తున్న ఐదుగురు ఆయాలకు 20 నెలల నుంచి జీతాలు రావడ లేదని సాంఘిక సంక్షేమశాఖ వార్డెన తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీ నయ్యర్ ఖలీల్ ఖుద్దూస్ ఆరోపిస్తున్నారు.

వీరికి 1989 ఏప్రెల్ వరకు జీతాలు సక్రమంగానే చెల్లించారట ఆ తర్వాత పోస్ట్ కంటిన్యుయేషన్ రాలేదని సాకుతో జీతాలు నిలిపారట. అంతే, అప్పటినుంచి ఇప్పటికి అతీగతీలేదు

అయా ఉద్యోగానికి సిద్ధపడి వచ్చిన వారు అగర్భ దరిద్రులైవుంటారు, అటువంటి నిర్భాగ్యులపై అధికారులు తమ సోమరితనమనే బ్రహ్మాస్త్రం ప్రయోగిస్తే వారేమైపోవాలి! సంబంధిత అధికారి ఎవరో కాని తక్షణం వారికి జీతాలు చెల్లించడం అవసరం.

రేబాల పట్టాభిరామరెడ్డి జయంతి

స్వర్గీయ రేబాల పట్టాభిరామరెడ్డి 80వ జయంతి సభ 21 తేది టౌన్‌హాల్‌లో వర్ధమాన సమాజాధ్వర్యాన జరిగింది. కావలి జవహర్ భారతి తెలుగు లెక్చరర్ డాక్టర్ వి. ఉమాదేవి "భాగవతము - భక్తి" అనే అంశంపై ప్రసంగించారు పట్టాభిరామరెడ్డిగారి సతీమణి శ్రీమతి సుజాతమ్మ, డాక్టర్ ఉమాదేవి శ్రీ చద్దల్లి గోవిందరెడ్డి చేతులమీదుగా సత్కరింపజేశారు. మన్నెం రామిరెడ్డి ప్రార్థనగీతంపాడారు వర్ధమానసమాజ కార్యదర్శి శ్రీ అగస్త్యరెడ్డి వెంకురెడ్డి స్వాగతవందనాలు పలికారు.

గీతా ప్రాశస్త్యం

నెల్లూరు ఆంధ్రసభలో 28 తేది సాహిత్య సదస్సు ఆధ్వర్యంలో గీతాజయంతి జరిగింది. శ్రీ విశ్వనాథ శ్రోతుల అధ్యక్షతన శ్రీ పోలూరి హనుమజ్జానకీరామశర్మ గీతా ప్రాశస్త్యమును వివరించారు. శ్రీ స్వయంపాకుల శ్రీనివాసులు ఉపన్యాసకులను సత్కరించారు.

★

సంక్రాంతి

ముహూర్తములు

8 తేది ఆదివారం ఉదయం 9.21 గంటలకు మీనలగ్నమున ఉపనయన, వివాహ, వ్యాపారారంభములు.

8 తేది శుక్రవారం ఉదయం 9.01 గంటలకు మీనలగ్నమున గృహారంభ, వ్యాపార, ఉపనయన, వివాహములకు శుభముహూర్తములు

ఫిబ్రవరి తిథులు

మాఘమాసం—

2 శని	తదియ	ఉ 8.00 గం	వ.
3 ఆది	చతుర్థి	ఉ 7.20	,,
4 సోమ	పంచమి	ఉ 7.35	,,
5 మంగళ	షష్ఠి	ఉ 7.50	,,
6 బుధ	సప్తమి	ఉ 9.00	,,
7 గురు	అష్టమి	ఉ 10.20	,,
8 శుక్ర	నవమి	ఉ 11.50	,,

—స్వయంపాకుల శ్రీనివాసులు ఎం.ఏ.

స్లిం రూపాన్ని స్లిమ్‌గా, అందంగా, ఆకర్షణీయంగా తీర్చిదిద్దే!
సోఫియా బ్యూటీ పార్లర్
మహిళలకు మాత్రం
రామునుస్ కాంప్లెక్స్ రోడ్
సొంగటోరు, నెల్లూరు
7707
BR Ads 5782



స్వర్గీయ మాగుంట రామచంద్రారెడ్డి కుమారుడు కోటారెడ్డి, కట్ల రామకృష్ణారెడ్డి కుమార్తె విద్యుత్. వీరి వివాహం 17 తేది నెల్లూరులో జరిగింది

పెండ్లిండ్లు

వాకాడు-శ్రీ సర్వారెడ్డి వరదారెడ్డి కుమారుడు, హైదరాబాదులో వ్యాపారరంగలోవున్న గోపాలరెడ్డి; నెల్లూరు-రిటైర్డ్ ఇరిగేషన్ డిప్యూటీ డి. ఇ. ఇ. స్వర్గీయ కొండా నారాయణ రెడ్డిగారి కుమార్తె శ్రీకళ వివాహం గత 6 తేది నెల్లూరు టి టి డి లో జరిగింది.

• • •

బసవర్తిపాడు-శ్రీ బికవవోలు సుబ్బారెడ్డి పౌత్రుడు స్వర్గీయ పెరియంబాకం మనోహరరెడ్డి తనయుడు శ్రీనివాసవరప్రసాద్ రెడ్డి; రుద్రవారిపాళెం-శ్రీ కలికి రామసుబ్బారెడ్డి తనయ లక్ష్మీప్రసూన పరిణయం గత 12 తే[illegible]ానూ టవున్ హాలులో జరిగింది.

• • •

ఇరిగేషన్‌శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగా పదవీవిరమణచేసిన అకాల మరణానికి గురియైన పుచ్చలపల్లి రంగారెడ్డి కుమారుడు సతీష్; నెల్లూరు-శ్రీ తిక్కవరపు గోపాలరెడ్డి కుమార్తె అంటే రిటైర్డ్ రాజకీయవాది, మాజీ ప్ర. వ మామ అయిన శ్రీ బెజ్జిపాటి రామరెడ్డి దౌహిత్రి జ్యోతి కళ్యాణం జనవరి 17తేది నెల్లూరు శ్రీ కస్తూరిదేవి విద్యాలయంలో జరిగింది

• • •

ఆనాడు ఇసిరింగు కోటింగు రాష్ట్ర వ్యాప్తంగా పేరుగాంచిన 'కోరా' విద్యా సంస్థ యజమాని శ్రీ బల్ల రామకృష్ణారెడ్డి కుమార్తె అంటే - స్వాతంత్ర్య సమరయోధుడు శ్రీ దొడ్ల సుబ్బరామరెడ్డి మనుమరాలు విద్యుత్; మైకామైన్ యజమాని, సౌజన్యుడు స్వర్గీయ మాగుంట రామచంద్రారెడ్డి కుమారుడు, స్నేహశీలి అయిన యువకుడు కోటారెడ్డి పెండ్లి 17 తేది నెల్లూరు టి టి డి లో జరిగింది.

• • •

మాజీ ప్ర. వ సభ్యులు గి. సౌమ్యులైన శ్రీ కె. కేశవరావు కుమార్తె మహేశ్వరి; కాళహస్తి రాబోయే ఓయ్యపరం స్వాస్థానీయుడు శ్రీ శ్రీ జంగం రంగనాయుడు కుమారుడు కొంతకాలం అమెరికాలో పనిచేసిన యోగ్యుడైన యువకుడు [illegible] విజయ్. వివాహం 17 తేది నెల్లూరు [illegible] జరిగింది.

• • •

పల్లిపాళెం-శ్రీ నాగారెడ్డి లక్ష్మీనారాయణరెడ్డి పౌత్రుడు రామచంద్రారెడ్డి కుమారుడు శైలేష్; నెల్లూరు-శ్రీ హేమాద్రి సుధాకరరెడ్డి కుమార్తె సరిత వివాహం మాగుంట సోదరత్రయం, అరుగుంట దశరథరామరెడ్డి, ఆదాల రామచంద్రారెడ్డి, బెజవాడ సురేష్‌రెడ్డిగారల 'విత్ బెస్టు కాంప్లిమెంట్స్'తో 17 తేది నెల్లూరు టి. టి. డి. లో జరిగింది.

• • •

నల్గొండజిల్లా వాసి, సెంట్రల్ ఇంటలిజెన్స్ డిప్యూటీడైరెక్టరు, లాన్సహుడి- మన వేణుగోపాల శ్రీ వీరరామచంద్రారెడ్డి పెద్దల్లుడు శ్రీ ఎం. ఎల్ ఎన్. రెడ్డి పుత్రుడు రాహుల్; శ్రీ కె. ఎస్. ఎన్. రెడ్డి పుత్రిక మాధవి పరిణయం 18 తేది సికింద్రాబాద్‌లోని ఇంపీరియల్ గార్డెన్స్‌లో జరిగింది.

• • •

వాసిలి - అనదగిన పుత్రరత్నాలను కన్న అదృష్టపు తల్లిదండ్రులు వాసిలి వెంకటరమణయ్య-అన్నపూర్ణమ్మల పెద్ద కొడుకు, పడమూరులో ఎ పి ఎ పి డి జిలో పనిచేస్తున్న వెంకటసుబ్బయ్య కుమారుడు, తిరుమనపల్లి సైల్ బిల్డింగ్‌లో ఎగ్జిక్యూటివ్‌గావున్న ఇంజనీరు రమేష్; హైదరాబాదు శ్రీ సి ఏ రావు కుమార్తె మృదుల వివాహం 19 తేది హైదరాబాద్ ఓం ఇంటర్నేషనల్ హోటల్‌లో జరిగింది.

• • •

నెల్లూరులోవున్న మైపాడు వాసి, మద్రాసు-ఫెర్రోమేగ్నెట్స్ కంపెనీ డైరెక్టరు శ్రీ ఎన్ కోదండరామరెడ్డి కుమారుడు విశ్వస్వరూప్; హైదరాబాదు-ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమీషనర్ శ్రీ వి. వీరారెడ్డి కుమార్తె డాక్టర్ శాంతి వివాహం 28 తేది హైదరాబాద్ [illegible] గార్డెన్స్‌లో జరిగింది.

* * *

అభివృద్ధి మార్గంలోవున్న నెల్లూరు పారిశ్రామికుడు, బి. వి. ఎస్ ఫార్మాస్యూటికల్స్ యజమాని శ్రీ బాదం వెంకటనారాయణ కుమారుడు వెంకటసత్యనారాయణ; వినుకొండ-శ్రీ గుడిపాటి గురుబ్రహ్మం కుమార్తె సుధారాణి పరిణయం 26 తేది వినుకొండ సాయిబాబాగుడిలో జరిగింది

• • •

నవయుగం ప్రెస్ యజమాని, సర్వప్రియుడైన పాతమిత్రుడు శ్రీ జి దశరథరామయ్య పుత్రిక దక్షిణి; గూడూరు-శ్రీ ఎ. దేశయ్య పుత్రుడు, బొంబాయిలో ఒకకంపెనీలో కంప్యూటర్‌శాఖలో పనిచేస్తున్న ప్రదీప్‌కుమార్ వివాహం 26 తేది నెల్లూరు శ్రీ పాండురంగ అన్నదాన సమాజంలో జరిగింది.

• • •

రాష్ట్ర పాపులర్ షోరూమ్స్ డాక్టరు వి పి జి కృష్ణమూర్తి కుమార్తె ఉష; వాయుదు పేటల-హైస్కూలు ఉపాధ్యాయుడు, సంచాలకులు శ్రీ రాయన శ్యామసుందర్ కుమారుడు వరం ఏకనాథ్ బి టెక్ వివాహం 26 తేదిరాత్రి నెల్లూరు టి టి డి లో అహ్లాద సమ్మర్దంగా జరిగింది

• • •

ముత్యాల వ్యాపారిగా ప్రసిద్ధుడు, వర్తకిగా మంచివాడైన శ్రీ సుంకర హనుమంతరావు - వాకుంటాండు మండలం అధ్యక్షురాలు, నెల్లూరు జి ప్ర. వ. ఉపాధ్యక్షురాలు శ్రీమతి నాగేశ్వరిగారల తనయ మాధవి; సికింద్రాబాదు రైల్వే మేనేజర్ శ్రీ బి అంకన్నరావు తనయుడు శ్రీనివాసరావు ఎఫ్ ఆ ఒ ఎఫ్ వివాహం 27 తేది హైదరాబాదు షాలిమార్ గార్డెన్‌లో జరిగింది.

• • •

నెల్లూరు కేశవ అండ్ కంపెనీ యజమాని శ్రీ పోచిరెడ్డి రామయ్య కుమారుడు డాక్టర్ హరిగోపాల్ యం. బి, బి యస్. రాజంపేట శ్రీ బొగ్గవరపు వెంకటేశ్వర్లు గుప్త కుమార్తె కల్యాణి బి యస్. సి. వివాహం రాజంపేట కన్యకాపరమేశ్వరి దేవస్థానమునందు 30 తేది జరిగింది.

చిత్రసమీక్ష

(7 వ పేజీ తరువాయి)

తన కొడుకు తనమాట కాదని ప్రేమపెళ్ళి చేసుకున్నప్పుడు, తన కొడుకుతో తాను మాట్లాడటం మానేసినప్పుడు, తనను విడిచి అమెరికావెళ్ళిన కొడుకు తనకు చేతికర్ర పంపినప్పుడు తన భార్య మరణించినప్పుడు, తల్లి చితికి నిప్పుపెట్టేందుకైనా అమెరికా నుంచి కొడుకు రాకుండా పోతాడా అని కొడుకుకోసం ఎదురుచూచినప్పుడు, కొడుకు రాకపోవటంతో నిరాశ చెందినప్పుడు, అమెరికానుంచి వచ్చిన మనవరాలి అభిమానాన్ని, ఆత్మీయతను పొందినప్పుడు, కొన్నికారణాలవల్ల మనవరాలు తిరిగి అమెరికాకు వెళ్ళిపోతే బాగుండునన్న నిర్ణయాన్ని వెలిబుచ్చినప్పుడు, ఆ అయిష్టతను వదిలి మరలా మనవరాలిని ఆప్యాయంగా హృదయానికి హత్తుకున్నప్పుడు. ఇంకా మిగిలా అన్ని సన్నివేశాల్లోనూ అక్కినేని చాలాగొప్పగా నటించాడు

మానస ప్రాసిన కథ చిన్నదే. తన కొడుకును ఎంతో ప్రేమానురాగాలతో పెంచుతాడు సీతారామయ్య. తాను ప్రేమించిన అమ్మాయినే పెండ్లి చేసుకోవాలనుకుంటాడు కొడుకు. తనకు ఇష్టంలేకపోయినా కొడుకు ప్రేమపెళ్ళి జరిపిస్తాడు సీతారామయ్య. కాని కొడుకుతో మాట్లాడటం మానేస్తాడు అది భరించలేని కొడుకు అమెరికా వెళ్ళిపోతాడు. తల్లి చావుకుకూడా రాడు అక్కడ్లో పెళ్ళి కార్యానికికూడా రాడు. తన కుమార్తె సీతను (మీనా) అమెరికా నుంచి పంపుతాడు. ఆమె సీతారామయ్య మనవరాలుగా మమతానుబంధాల ఆత్మీయతలు పెంచి, తగాదాలుసరిదిద్ది విడిపోయినవారిని కలుపుతుంది

కథన్నా కథనం బాగుంది. చిత్రంలోని సన్నివేశాలన్నిటినీ దర్శకుడు క్రాంతికుమార్ చిరస్మరణీయంగా చిత్రీకరించాడు ముఖ్యంగా స్వచ్ఛమైన తెలుగుదనాన్ని, అందమైన పల్లెవాతావరణాన్ని కమనీయంగాచూపాడు. అమెరికాలోపుట్టి అమెరికాలో పెరిగిన సీతలో తెలుగుదనం తొణికిసలాడించాడు పల్లె వాతావరణంలో సీత పొందిన ఆనందం, ఆమెకూ, సీతారామయ్యకు, మనసురాలు లాతగా వారి సర్వ్య పరిగిన ఆత్మీయత, ఇంటిలో ని ఇతర సభ్యులకూకూడా అదే అంటింది మమత ఇవన్నీ మెచ్చుకోదగ్గ స్థాయిలో వున్నాయి

సీతగా మీనా సుందరంగా, ముద్దుగా, స్వచ్ఛరూపిగా కనిపించింది. మంచిని నటి అనిపించింది. ఆత్మీయతను చూపగానే సీతలో దుఃఖం పొంగుతుంది కాని దాన్ని అణచుకుంటుంది కాని కన్నీళ్ళను దాచుకొని అందరిముందూ ఆనందంగాకనిపిస్తుంది ఈసన్నివేశాల్లో గుర్తింపుతుండే నటనచూపింది. మిగతానటీనటులుకూడా బాగానటించారు. సీతారామయ్య భార్యగా రోహిణి హట్టంగడి నటన ఎంతోబాగుంది.

గణేష్‌పాత్రో మాటలు బరువుగా వున్నాయి. వేటూరి పాటలన్నీ కీరవాణి సంగీతంలో కమ్మగావున్నాయి. ముఖ్యంగా "కలికి చిలకలకొలికి మాకు మేనత్త" పాట వినదగింది. ★

సినిమా

(7 వ పేజీ తరువాయి)

"ఇద్దరు పెళ్ళాల ముద్దుల మొగుడు"

ఇది ప్రేక్షకులకన్నా ముఖ్యంగా పోలీసువారిని ఆకర్షించే టైటిల్. అలా చిత్రం పేరుతో సంచలనం సృష్టిస్తే విపరీతమైన పబ్లిసిటీ వస్తుందని కొందరి అభిప్రాయం. నేడు బహుభార్యాత్వం ఒకటుంది. కాని, ప్రభుత్వోద్యోగులు—అందునా రక్షణశాఖలో ఉండే ఒకరనికి ఇద్దరు పెళ్ళాలు ఉండే, పడే అవస్థలతోపాటు ద్వితీయ కళత్రం సమాజసంకాదనికూడా చిత్రంద్వారా చెప్పదలచుకున్నాడట డైరెక్టర్ రేలంగి నరసింహారావు. ఒక రాష్ట్రంలోని పోలీసు సంఘాలవారు ఈ టైటిల్‌వల్ల ఆక్షేపణ చెప్పడం, చిత్రంచూశాక వాళ్ళేమి అభ్యంతరంచెప్పరని నిర్మాతలు ప్రకటనచేస్తున్నారు అంతా మామూలే. ద్విపాత్రలు ధరించే రాజేంద్రప్రసాద్ సరసన అనూష, కిన్నెర రశ్మి నాయికలు. ఇంకా వై. విజయ, శ్రీలక్ష్మి, కల్పనారాయ్, వేలు, కృష్ణ చైతన్య ఉంటారు. ఫిబ్రవరి 1 న షూటింగ్ విశాఖపట్నంలో ప్రారంభమవుతుంది. కథ, మాటలు: కాశివిశ్వనాథ్

బాలకృష్ణ, శ్రీదేవి

ఒకప్పుడు ఎన్. టి. ఆర్. సరసన ద్యూయెట్లలో చెట్టాపట్టాలేసుకుని చెంగున గెంతిన శ్రీదేవి ఇప్పుడు ఆయన పుత్రుడు బాలకృష్ణ సరసన నాయికగా సి. అశ్వనీదత్ చిత్రంలో నటించబోతోంది. దర్శకత్వం: కె రాఘవేంద్రరావు. సంగీతం: ఇళయరాజా, సినిమాస్కోప్-ఫోర్ ట్రాక్ స్టీరియోఫోనిక్ సిస్టంలో తయారవుతుంది భారీ చిత్రం.

భార్గవ్ ఆర్ట్స్ ప్రొడక్షన్స్ "మధురానగరిలో"

రసత్తరమైన కథను కొత్తవారితో నింపాదిగా, నిమగ్నతతో రూపొందించవచ్చు. విజయవంతం చేయవచ్చు. శక్తి వంచనలేకుండా కృషి చేయడమే నా ధ్యేయం. 'మధురానగరిలో' నూతన నూతన పాత్ర కామెడీ చిత్రం. కథకు సరిపడే హీరోలకోసం కంచుకాగడా పెట్టి గాలించి, చివరికి రియాజ్‌ఖాన్, జయంత్‌కుమార్, చిన్నా, ప్రశాంత్ అనే వలుగురిని ఎంపికచేశాం. నా మరియొక చిత్రాలకు మధురమైన సంగీతాన్ని అందించిన బాలకృష్ణ అనే యువకుణ్ణి మ్యూజిక్ డైరెక్టరుగా పరిచయంచేస్తున్నా" మన్నారు భార్గవ్ ఆర్ట్స్ ప్రొడక్షన్స్ అధినేత ఎస్. గోపాలరెడ్డి. ఈ విశిష్టమైన చిత్రంలో విరోషా నాయిక. వై. విజయ, కల్పనా, బాబూమోహన్, అనిల్, విశాఖపట్నంలోని రంగస్థల కళాకారులుకూడా పాల్గొంటున్నారు. మద్రాసు త్యాగరాయనగరిలో ఎస్. గోపాలరెడ్డి ఆధ్వర్యంలో నిర్మాణదశ రాజేశ్వరి కళ్యాణమండపంలో జనవరి 17 ప్రారంభోత్సవం జరిగింది. 21 తేదీనుంచి విశాఖపట్నం పరిసరాలలో షూటింగ్ జరుగుతోంది. ఒకే షెడ్యూల్లో షూటింగ్ పూర్తవుతుంది. మాటలు: గణేష్‌పాత్రో, పాటలు: వెన్నెలకంటి కళ: కె. రామలింగేశ్వరరావు సంయుక్త దర్శకత్వం రావుశ్రీ సహకార దర్శకత్వం: సూరపనేని రాధాకృష్ణ. మల్లి కృష్ణప్రసాద్. కూర్పు: తిరునావుక్కరసు ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్: ర గారెడ్డి. దర్శకత్వం: కోడి రామకృష్ణ "గతా 10 నుంచి బాలకృష్ణ హీరోగా ఓ చిత్రం, దాని తర్వాత సురేష్ హీరోగా ఒక చిత్రం, ఇంద్యాల దర్శకత్వంలో ఓ చిత్రం ప్లాన్ చేశాం" అన్నారు ఎస్. గోపాలరెడ్డి ★

అన్నిరకాల మందులు, పెటిరిసరి, కాస్మోటిక్స్, సరసమైన ధరలకు లభించును. విచ్చేయండి !

వివేకా మెడికల్స్

పొగతోట సెంటర్
ట్రంకురోడ్డు-నెల్లూరు
ఫోన్: 27691 రెసి: 24361

ఇల్లు అమ్మబడును

నెల్లూరు ఎ సి నగరు మైయిను బజారు, వినాయకగుడి దగ్గర 46 అం॥ విస్తీర్ణములో 25 అం॥ గల విద్యుత్ రేకుల వంట కలిగిన మూడు భాగముల ఇల్లు సంప్రదించుటకు. అమ్మబడును

కె. సీతారామయ్య
W/10-348, కామాక్షి గరు,
సంతపేట, నెల్లూరు.

ఇల్లు బాడుగకు

జేమ్సుగార్డనులో 15/115-24 అను నంబరుగల ఇల్లు ఆఫీసులకు బాడుగకు ఇవ్వబడును.

వివరములకు
చక్కిరాల రమణమూర్తి
వర్తక హాల్ ఎదురుగా
నెల్లూరు.

సర్వీస్ సర్వీస్ సర్వీస్

VCR, VCP, CTV
కంప్యూటర్లు మరియు స్టీరియోలు

అత్యాధునిక ఉపకరణములచే అనుభవజ్ఞులైన సాంకేతికులచే లోపరహిత సర్వీసు అందించబడును.

VCR, TV ల సర్వీసు [illegible]

ఎలక్ట్రానిక్స్ & ఎలక్ట్రానిక్స్

C.S.O కాంప్లెక్స్, VRC సెంటర్
OPP: [illegible] నెల్లూరు.
ఫోన్: 7959

ఉత్తరక్రియలు



మా తండ్రి

శ్రీ మాదాసు సేతురామయ్యగారు

(కుల్లూరు, కలువాయి మండలం, నెల్లూరు జిల్లా.)

28-1-91 తేది సోమవారం హైదరాబాదులో పరమపదించారు.

వారి ఉత్తరక్రియలు

7-2-91 తేది గురువారం కుల్లూరు గ్రామంలో

మా స్వగృహమున జరుగును.

గాన బంధుమిత్రులకు తెలుపడమైనది.

ఇట్లు

మాదాసు గంగాధరం

Ex. M. L. C.

Edited, Printed & Published by N. Dolendra Prasad at the Zamin Ryot Press, Nellore